26.7.1996 శుక్రవారం 12 పేజీలు సంపుటి:68 సంచిక:30 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

మామిడి తాండ్ర అమ్మబడును

మేలి రకాల మామిడి పండ్లు, చక్కెరతో తయారైన మంచి రుచికరమైన మామిడి తాండ్ర తూర్పు గోదావరి జిల్లా తయారీ హోల్‌సేల్‌గా అమ్మబడును.

— వివరములకు —

వీరభద్రరావు,
8/721, చిత్రకూటం, రంగనాయకులపేట, నెల్లూరు.

పెరిగిన పన్నుల తాకిడి తట్టుకొని, అప్పు ఏలపాలు కాకుండా సన్నజనం.....

ఆంధ్రలో బ్రతకడమిక అసాధ్యం!

ఆర్థిక సంక్షోభ నివారణ పేరుతో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు తీసుకొన్న నిర్ణయాలు సాధారణ ప్రజానీకపు నిత్య జీవనాన్ని దుర్భరము, దుస్సహము చేసి వేశాయి. మద్యపాన నిషేధాన్ని కొనసాగించక తప్పని రాజకీయ ఒత్తిడితో, ఖజానాను కేవలం అదనపు పన్నుల విధింపుతోనే నింపాలనే నిర్ణయం తీసుకోవడం వల్ల ఒక్కసారిగా ప్రజలపై అలవిమాలిన భారం పడిపోయింది. ఒకవైపు కేంద్రంలో దేవెగౌడ పెట్రోలు ధరల రూపంలో జనాన్ని వాయబాదితే; ఇక్కడ చంద్రబాబు విద్యుత్ రేట్లు, వాణిజ్య పన్నుల పేరుతో కొరవా సరవా పూసిరి తీసి, చెవులు కొప్పేట్టారు.

పెరిగిన పెట్రోలు ధర, తగ్గిన బియ్యం సబ్సిడీ, తాకితే కాలిపోయే కరెంటు బిల్లు, నక్షత్రాలకు చేరుతున్న కూర, నార విలువలు, బస్‌చార్జీలు మధ్యతరగతి కుటుంబానికి నెలకు వెయ్యి రూపాయల అదనపుఖర్చు పెంచుతున్నాయి!

ఆర్థిక సమస్యల నుంచి బయట పడడం ఎట్లా అని సదస్సులు జరిపి, చర్చాగోష్టులు నిర్వహించి, అంతా ప్రజల ఇష్ట ప్రకారమే జరుగు తుందన్న భ్రమ కల్పించి, హఠాత్తుగా తన చిత్తం వచ్చిన రీతిలో పన్నుల బడితె తీసుకొని బాదిపారేశా రాయన.

సబ్సిడీ బియ్యం, మద్య నిషేధం వంటి జనాకర్షక పథకాల వల్ల ఏర్పడిన లోటు నంతటినీ పన్నుల రూపంలో పూడ్చుకోవాలని చంద్ర బాబు నిశ్చయించడం చాలా బాధాకరం. ఒకేసారి రెండువేల కోట్ల భారం వేశాడు జనం పైన! సబ్సిడీ బియ్యం ధరను రూ.3.50లు చేయడం ద్వారా 550 కోట్లు; విద్యుత్ చార్జీల పెంపకం ద్వారా 1100 కోట్లు; నీటితీరువా, వాణిజ్య పన్నుల రూపంలో చెరి 250 కోట్లు; వృత్తి పన్ను వంటి వాటి ద్వారా కొరవ, సరవా దండాలన్నది ఆయన అంచనా. రెండు వేల కోట్లని ఆయన చెప్తున్నారు కాని, వాస్తవంలో అది మరొక వెయ్యి కోట్లు అదనంగా వుంటుందన్నది పరిశీలకుల అభిప్రాయం.

ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో పన్ను విధింపు మన రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదు; ఇతర ఏ రాష్ట్రంలోనూ జరిగినట్లు వినలేదు. ప్రజల ఆర్థిక పరిస్థితి, వారి ఆదాయ వ్యయాలపై ఏ మాత్రం అంచనా, అవగాహన వుండినా ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకొనేవారు కాదు.

చంద్ర బాబు ఇప్పుడు కొత్తగా వేసిన ప్రతి పన్ను సన్నజనం పూసిరి తీసేది. ఈ పెరిగిన పన్నుల ఫలితంగా సగటు మధ్య తరగతి కుటుంబీకుడికి, సన్నరైతుకు వ్యక్తిగతంగా పడే భారం అంచనా వేసి చూస్తే — ఈ రెండు వర్గాల ప్రజలూ అప్పుల ఊబిలో కూరుకుపోక తప్పదా అన్పిస్తుంది; ఆంధ్ర రాష్ట్రంలో బ్రతకడం అటివయ్యే పనేనా, ఇతర రాష్ట్రాలకు వలస పోవడం క్షేమమౌతుందా అన్పిస్తుంది.

వ్యవసాయాన్ని మరీ దారుణ దెబ్బ తీశారు ముఖ్య మంత్రి. ఎకరాకు పంటకు ఒక బస్తా ధాన్యం అంటే — వరి రెండు పంటలు పండించే వారు ఏడాదికి రూ.600లు చెల్లించ వలసి

కొరవ 7 పేజీలో



ఢిల్లీలో ప్రధాన మంత్రి దేవెగౌడను కలిసి, ఆల్‌మట్టి నుంచి విశాఖ ఎయిర్‌పోర్టు వరకు సమస్యల జాబితా సమర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీ తిక్కవరపు సుబ్బరామ రెడ్డి

నక్సల్స్‌పై ఎందుకు నిషేధం?

నక్సల్స్ సంస్థల్లో కీలకమైన పీపుల్స్ వార్‌పై నిషేధం విధించి తెలంగాణా జిల్లాల్లో ఎన్‌కౌంటర్ యుద్ధానికి నాంది పల్కారు ముఖ్యమంత్రి శ్రీనారా చంద్రబాబు నాయుడు. వున్నట్లుండి ఆయన తీసుకొన్న ఈ నిర్ణయం పోలీసు వర్గాలను కూడా ఆశ్చర్య పరిచింది.

పీపుల్స్‌వార్‌పై, శ్రీనేదురుమల్లి జనార్దనరెడ్డి తొలిసారి నిషేధం విధించారు. ఎన్టీ రామారావు గారు ముఖ్యమంత్రి కాగానే ఆ నిషేధం ఉపసంహరించారు. అప్పట్లో పోలీసు అధికారులు ఎంతగా ప్రతిఘటించి నప్పటికీ - ఎన్నికలలో వారి సహాయం పొందినందు వల్ల కృతజ్ఞతా సూచకంగా ఎన్టీఆర్ ఆ నిర్ణయం తీసుకొన్నారు. నక్సలైట్లకు ఒక అవకాశం ఇచ్చి చూద్దాం అనే డైలాగులు పలికేవారాయన. అప్పటినుంచి పోలీసులు తరచు నిషేధం మాట మాట్లాడుతూనే వున్నారు. సందు దొరికినప్పుడల్లా ప్రభుత్వాన్ని అడుగుతూనే వున్నారు. కాని, ఎన్టీఆర్ విన్పించుకోలేదు; ఆ తర్వాత చంద్రబాబూ పట్టించుకోలేదు. ఇప్పుడు వున్నట్లుండి నిషేధం తొలగింపు నిర్ణయం తీసుకొన్నారు.

ప్రజాందోళనలు భరించలేమనే భయం చంద్రబాబును కలవరపరుస్తున్నదా?

ఈ హఠాత్ నిర్ణయానికి కారణం - నక్సల్స్ కార్యకలాపాలను కట్టడి చేయడం కాదని పరిశీలకుల అభిప్రాయం. అదే అసలు ఉద్దేశ్యమై వుంటే ఆ నిర్ణయం ఎప్పుడో తీసుకొని వుండాలి. ఏడెనిమిది నెలల క్రితం నక్సలైట్లు ఎమ్మెల్యే మాగుంట సుబ్బరామిరెడ్డి గారిని చంపినప్పుడు చంద్రబాబు ఉలుక లేదు; పలుసటిట్టి హోం మంత్రి బంధువులతో సహా పలువురు రాజకీయవాదుల ఇళ్లు పేల్చి పారేసినప్పుడూ ముఖ్యమంత్రి పలకలేదు.

పోలీస్ స్టేషన్లపై దాడిచేసి తుపాకు లెత్తుకపోయినా, మందు పాతర్లు పేల్చి ఎందరు పోలీసులను మట్టుపెట్టినా పట్టించుకోలేదు. చివరకు మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను ప్రచారానికి తిరగకుండా నిరోధించినా, రాజకీయ పార్టీల జీపులు తగులబెట్టినా, ఓటు వేస్తే వేళ్లు తెగనరుకుతామని బెదిరించినా తెలిసీ తెలియనట్లే మౌనం వహించారు ముఖ్యమంత్రి.

అటువంటిది ఇప్పుడు వున్నట్లుండి ఈ నిర్ణయం ఎందుకు తీసుకొన్నట్లు? పరిశీలకుల దృష్టిలో దీనికి అసలు కారణం రాజకీయంగా నక్సలైట్ల నుంచి తనకు ఇబ్బంది ఎదురౌతాయని ముఖ్యమంత్రి భయపడడమే! ఆర్థిక ఇబ్బందులు తగ్గించు కోవాలనే సాకుతో ముఖ్యమంత్రి చాలా ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకొంటున్నారు. సబ్సిడీ బియ్యం ధర, విద్యుత్ ఛార్జీలు, నీటి తీరువా వంటి వాటిని పెంచడం [illegible] వెల్లువ. పెల్లుబుకు తుందని చంద్రబాబుకు తెలుసు. వివిధ రాజకీయ పార్టీలు దీనిపై ఆందోళన ప్రారంభిస్తాయనీ తెలుసు. ఆ ఆందోళనలో నక్సలైట్లు కలిస్తే తెలంగాణా జిల్లాల్లో అదుపు చేయలేని అలజడి, అశాంతి ఏర్పడుతాయని ముఖ్యమంత్రి భయపడుతున్నారు. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్, బిజెపి పార్టీలు మాత్రమే ఆందోళన ప్రారంభిస్తాయని; సిపిఐ, సిపిఎంలు మిత్ర పక్షాలు కాబట్టి ఆ రెండు పార్టీల అలజడి ఎంతో కాలం నిలవదని! అయితే నక్సలైట్లు ఆ ప్రదర్శనలలో పాల్గొంటే; బారు బందులు, ఊరేగింపులు నిర్వహిస్తే [illegible] వాతావరణం [illegible] చంద్రబాబు

కొరవ 10 పేజీలో

లోక్‌సభలో సంచలనం సృష్టిస్తున్న తిక్కవరపు సుబ్బరామ రెడ్డి!

పార్లమెంట్ సభ్యులుగా శ్రీ తిక్కవరపు సుబ్బ రామ రెడ్డి కొత్త చరిత్ర సృష్టించారు. లోక్‌సభకు తొలిసారిగా ఎన్నికైన పన్నెండవ నెలల కాలంలోనే మొదట 14 ప్రైవేటు బిల్లులు ప్రవేశ పెట్టారాయన.

పార్లమెంట్ నియమావళి చాలా సంక్లిష్టమైనది. లేచి నిలబడాలన్నా, కూర్చోవాలన్నా, మాట్లాడాలన్నా, ప్రశ్నలు వేయాలన్నా సవాలక్ష నిబంధనలు పాటించాలి. రెండు మూడు సార్లు పార్లమెంటుకు ఎన్నికై, నిబద్ధతతో సమావేశాలలో పాల్గొనే సీనియర్లకు తప్ప విరివిగా [illegible] - చర్చలలో పాల్గొనడం మనం చాలా అరుదుగా తప్ప వినము.

అటువంటిది సుబ్బరామిరెడ్డి గారు తొలి సమావేశాలలోనే 14 ప్రైవేటు బిల్లులు ప్రవేశ పెట్టారు. ప్రతిరోజూ ప్రతి సమావేశంలోనూ క్రమం తప్పకుండా ఏదో ఒక అంశంపై మాట్లాడుతూనే వున్నారు. ప్రశ్నల మీద ప్రశ్నలు గుప్పిస్తున్నారు. స్టార్, అన్‌స్టార్ క్వశ్చన్లు ఆయనకు సంబంధించి ఇప్పటి వరకు వందల దాకా జవాబులు వచ్చాయి. ఎంతో అనుభవం కల్గిన

పార్లమెంట్ పాఠాలు అంత త్వరగా అభ్యసించ గలగడం అబ్బురమే!

అవి వంట బట్టని కొత్తగా గెల్చినవారు ఆ రూల్సు, గిల్సు అర్థం చేసుకొనే లోపలే ఐదేళ్ల పుణ్యకాలం గడిచి పోతుంది. అందువల్లే పార్లమెంట్‌లో 540 మంది సభ్యులున్నా క్రమం తప్పకుండా మాట్లాడేవారి సంఖ్య పాతిక, ముప్ఫయికి మించదు. ముప్ఫాతిక భాగం మంది ఒక్కసారి లేచి నిలబడ కుండానే, ఆసన సభ్యులుగా రిటైరౌతుంటారు. టాగారెడ్డి వంటివారు ఓటమి లేకుండా పార్లమెంటేరియన్‌కు తప్ప గాని సాధ్యం కాదు; పదివారాల లోపలే ఆ అనుభవం సాధించారు సుబ్బరామ రెడ్డి గారు. అభినందించి తీరవలసిన విషయమిది.

ఆయన ప్రవేశ పెట్టిన ప్రైవేటు బిల్లులలో విద్య, జనాభాకు సంబంధించినవి కీలకమైనవి. దేశంలో నివసించే పిల్ల లందరికీ నిర్బంధంగా, ఉచితంగా పదవ తరగతి వరకు చదువు చెప్పించేందుకు ప్రభుత్వం చట్టం తయారు చేయాలని; అందుకు అవసరమైన సంఖ్యలో స్కూళ్లు ప్రారంభించాలని; ఆ స్కూళ్లలో చదివే పిల్లలందరికీ యూనిఫారాలు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం సైతం ఉచితంగా ఇవ్వాలని; దారిద్ర్య రేఖకు దిగువగా వుండే కుటుంబాల లోని పిల్లలందరికీ స్కూలు నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు చదువు ఉచితంగా చెప్పించాలని; కులమత వివక్షల లేకుండా పేదరికం ప్రామాణికంగా ఉచిత విద్యా సౌకర్యాలు, స్కాలర్‌షిప్‌లు వర్తింప జేయాలని కోరుతూ సుబ్బరామరెడ్డి గారు పార్లమెంటులో బిల్లులు ప్రవేశ పెట్టారు.

జనాభా నియంత్రణను నిర్బంధం చేయాలన్నది సుబ్బరామ రెడ్డి గారి కోరిక. అందు కోసం ఒక ప్రైవేటు బిల్లు ప్రవేశ పెట్టారు. ఒకే ఒక బిడ్డతో కుటుంబ నియంత్రణ పాటించడానికి ఇష్టపడే కుటుంబాలకు నిత్యావసర వస్తువులు రేషన్ ధరలకు సరఫరా చేసి; వారి బిడ్డకు ఉచిత విద్య, ఉద్యోగం హామీ వంటివి ఇవ్వాలని ఆయన సూచించారు.

ప్రైవేటు బిల్లులతో పాటు 13 వాయిదా తీర్మానాలు ప్రతిపాదించారు. దేశం నుంచి మేధావుల వలస అరికట్టడం; దేశంలో స్త్రీలు, పిల్లల మీద పెరిగి పోతున్న అత్యాచారాలను కఠినంగా అణచి వేయడానికి చట్టం చేయడం; పేదలకు వివాద పరిష్కారానికి అత్యవసరంగా ఒక యంత్రాంగం నెలకొల్పడం; కాలేజీలు, స్కూళ్లలో మత్తు పదార్థాల సేవనం నిరోధించడానికి చర్యలు చేపట్టడం; కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాల విషయంలో సర్కారియా కమిషన్ సిఫార్సులు పాటించడం; సినిమాలలో మితిమీరి పోతున్న సెక్స్, హింసలను అదుపు చేయడం; దేశంలో క్యాన్సర్ రోగులకు ఆధునిక వైద్య వసతులు కల్పించడం; దేశంలో వివిధ ప్రాంతాల మధ్య అభివృద్ధి సమతూకంతో సాగేటట్లు ఒక కార్యప్రణాళిక రూపొందించడం; వృద్ధులు, అంగవికలుర కోసం ఒక స్పష్టమైన విధానం రూపొందించడం; ప్రతి వ్యక్తికీ వుండడానికి ఇల్లు చేయడానికి పని ప్రాథమిక హక్కులుగా గుర్తించడం ఆయన ప్రతిపాదించిన తీర్మానాలలో కొన్ని.

ఈ బిల్లులు, తీర్మానాలన్నీ సాంఘిక సంక్షేమాన్ని వుద్దేశించినవి. వ్యక్తిగత స్వార్థం, ప్రయోజనాలకు అతీతంగా అంతా దేశ ప్రజల హితం కోరి పనిచేయాలనే అభిప్రాయం ఆశయం ఆయనలో పటిష్టంగా నిక్షిప్తమై వున్నది. అందుకే నిదర్శనమీ తీర్మానాల పరంపర.

ఇవికాక సుబ్బరామ రెడ్డి గారు పార్లమెంట్‌లో నిరుద్యోగ సమస్య, ఆర్థిక సంస్కరణలు, నేషనల్ హైవే పునర్నిర్మాణం, పారిశ్రామిక [illegible] పరిశ్రమల అభివృద్ధి, [illegible] గురించి సుదీర్ఘ ఉపన్యాసాలు చేశారు. ఆల్‌మట్టి సమస్యపై పలుమార్లు ప్రధాన మంత్రిని నిలదీశారు. ఆ ప్రసంగాలను అక్కడ ప్రచురించడం కష్టం. చాలా

కొరవ 7 పేజీలో



పదవీ విరమణ చేసిన ఎన్జీవో నేతకు మల్లారెడ్డిని సన్మానిస్తున్న మునిసిపల్ చైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి

షేర్ మార్కెట్ చితికిపోయింది!

షేర్ కాలం

డా. ఎ. దుర్గా ప్రసాద్

బడ్జెట్ ప్రతిపాదనల ఫలితంగా దేశంలో షేర్ మార్కెట్ కుప్పకూలింది. బిఎస్‌ఇ ఇండెక్స్ దాదాపు పదిశాతం పడిపోయింది. బడ్జెట్‌లో షేర్ మార్కెట్ మాంద్యం తొలగించే అంశాలేవీ లేక పోవడంతో పాటు, పలు బ్లూచిప్ కంపెనీల లాభదాయకతను క్షీణింపజేసే విధానాలు ప్రకటితమౌడంతో ఇన్వెస్టర్లు చాలా నిరాశ పడ్డారు.

మార్కెట్ సెంటిమెంట్‌ను బాగా దెబ్బతీసిన అంశం - మినిమం ఆల్టర్నేటివ్ ట్యాక్స్ ప్రతిపాదన. లాభాలార్జిస్తున్న దాదాపు 1500 కంపెనీల ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపుతుంది నిర్ణయం. ఇప్పటివరకూ లాభాలతో వున్న ఆ కంపెనీలు ఇప్పుడిక అంత లాభాలు చూపించవు. అందువలన ఇన్వెస్టర్లు నిరాశకు గురైనారు.

ఇండెక్స్ పడిపోవడం వల ఇన్వెస్టర్ల షేర్ల విలువ విపరీతంగా పడిపోయింది. ఈ నష్టం ఐదుమించు వేయి కోట్లు వుంటుంది. పతనం ఇంకా కొనసాగుతూనే వున్నందు వల్ల, మరొక వారానికి అని నష్టం పరిమాణం అర్థం కాదు. కొత్త పన్ను వల్ల ప్రభుత్వానికి 1600 కోట్ల ఆదాయం రాగలదని అంచనా. అయితే - దీనివల్ల ఇన్వెస్టర్లకు జరిగే నష్టం అంతకు రెట్టింపుకు చేరినా ఆశ్చర్యం లేదు.

ఈ బడ్జెట్‌లో కార్పొరేట్ ట్యాక్స్‌పైన సర్‌ఛార్జి రద్దు అవుతుందని; డివిడెండ్‌పై రెండు సార్లు పన్ను విధించే విధానం తొలగింప బడుతుందని భావించారు. అవి రెండూ నెరవేరలేదు. సర్‌ఛార్జి మాత్రం సగం తగ్గింది. ఇది తప్ప సెకండరీ, ప్రైమరీ మార్కెట్లకు ఉత్సాహం కల్పించే నిర్ణయాలేవి లేవు బడ్జెట్‌లో! అందువల్ల మార్కెట్ చతికి పోయింది.

వడ్డీరేట్లకు స్వేచ్ఛ - డిపాజిట్లకు ఉత్సాహం

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు తమ ఇష్టం వచ్చిన వడ్డీరేటును నిర్ణయించుకొనే స్వేచ్ఛ మంజూరు చేశారు ఆర్థిక మంత్రి. అందువల్ల డిపాజిట్లపై వడ్డీ బాగా పెరుగుతుంది.

ఇప్పుడు చాలా కంపెనీలు 15శాతం మాత్రమే వడ్డీ ఇస్తున్నాయి. అది 19శాతం వరకు పెరగవచ్చు. సుందరం ఫైనాన్స్, లాయిడ్స్ ఫైనాన్స్, రిలయన్స్ క్యాపిటల్, కోటక్ మహీంద్ర వంటి కంపెనీలు వడ్డీ రేట్లు పెంచుతాయి.

రిజర్వు బ్యాంకు వద్ద రిజిష్టరైన ఫైనాన్సు కంపెనీలు దేశంలో కేవలం

కొరవ 7 పేజీలో

PHILIPS



HOME APPLIANCES

Coffee Maker Shavers, Lady Shavers, Grill Baking Ovens, Vaccum Cleaners, Mixies, Juicers, Irons, Hair Stylers, Hand Mixers

Authorised Show Room Ph: 23446

S.S.POINT

Opp: Ramakanth Lodge, Trunk Roa d, Nellore-1

Let's make things better.

కొనదగిన షేర్లు - అమ్మాల్సిన షేర్లు!

బడ్జెట్ వల్ల కొన్ని కంపెనీలు విపరీతంగా నష్టపోయే పరిస్థితులు ఎదుర్కొంటుంటే, మరికొన్ని లాభాలు పెంచుకొనేందుకు సిద్ధమవు తున్నాయి. ఇట్లా మంచి భవిష్యత్ వున్న కంపెనీలలో కాడిల్లా, క్యారియర్ ఎయిర్‌కాన్, ఏషియన్ పెయింట్స్, బ్రూక్ బాండ్ లిప్టన్ వంటివి ముఖ్యమైనవి.

కాడిల్లా ధర రూ.260ల లోపు వుంది. ఈ ధరలో కొంటే కనీసం ఏడాదిపాటు వుంచుకొనే వారికి మంచి లాభం వచ్చే అవకాశం వుంది. బూట్ పేస్టుపైన 20 శాతం వున్న ఎక్సైజ్ డ్యూటీని 10 శాతానికి తగ్గించడం, కార్పొరేట్ సర్‌చార్జి తగ్గించడం ఈ కంపెనీ లాభాలను పెంచుతున్నది.

కోల్ ప్రోడక్ట్స్ కాపీల పైన డ్యూటీ తగ్గడం వల్ల కంపెనీ లాభాలను పెంచుతుంది. హిందూస్థాన్ లివర్‌కూ ఇదే మంచి అవకాశం. [illegible] ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు వల్ల నిర్మ కంపెనీ అమ్మకాలు బాగా పెరుగుతాయి. [illegible] కంపెనీ లాభాలు మరీ అధికంగా [illegible] అవకాశం వుంది. వారికి [illegible] 25 నుంచి [illegible] శాతానికి తగ్గి పోయింది. బజాజ్ ఆటోకు క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ సౌలభ్యం లభించింది.

బడ్జెట్ వల్ల నష్టపోయే కంపెనీలలో రిలయన్స్ ప్రధానమైనది. 97 మార్చి నాటికి వీరు 170 కోట్ల రూపాయల పన్ను కట్టి [illegible] వుంటుంది. వీరు తయారు చేసే [illegible] పైన కస్టమ్స్ డ్యూటీ తగ్గడం వల్ల, విదేశీ దిగుమతులు పెరిగి అమ్మకాలు [illegible].

బడ్జెట్ ప్రభావాల పరిశీలన!

టిస్కో కూడా ఇప్పటి వరకు జీరో ట్యాక్స్ కంపెనీ. ఇప్పుడు ట్యాక్స్ కట్టాలి. లాభాలు పడిపోతాయి. ఎగుమతులు చేయగల్గితే కంపెనీకి భవిష్యత్తు.

టెల్కో కూడా ప్రభావిత మౌతున్నది. దాని టాటా సుమో వంటి వాహనాలపై 5 శాతం పన్ను పెరిగింది.

హింసకు లైసెన్సు

రాజకీయ పార్టీల ప్రత్యర్థులను హతమార్చే ప్రమాదకర సాంప్రదాయానికి నాంది ప్రస్తావన చేస్తున్నది తెలుగు దేశం ప్రభుత్వం. చంద్రబాబు నాయుడికి కలకత్తాలో జ్యోతిబసు వలె ఆజన్మాంతం సిఎం కుర్చీని అంటి పెట్టుకొని వుండాలని అభిలాష. ఆ కోరికతో ఆయన బెంగాల్‌లో సిపిఎం వలెనే తెలుగు దేశం పార్టీని సమర సన్నద్ధం చేసి, గ్రామ స్థాయిలో తిరుగులేని ఆధిపత్యం నెల కొల్పాలని తలపోస్తు వున్నట్లున్నారు. ఆ దృష్టితోనే ఆయన ప్రభుత్వం తెలుగు దేశం పార్టీలోని కిరాతకులకు హింసకు లైసెన్సు మంజూరు చేసి నట్లుంది.

హైదరాబాదులో మంగళ వారం రాత్రి జరిగిన అనంతపురం జిల్లా పెనుగొండ మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎస్.వి. రమణా రెడ్డి సోదరుడు ఓబుల రెడ్డి దారుణ హత్య ఈ హింసాత్మక రాజకీయ వైఖరికి పరాకాష్ట అని చెప్పవచ్చు. రాజధాని నగరంలో; సంపన్నులు, విఐపిలు, అధికారులు నివసించే కీలక ప్రాంతమైన బంజారా హిల్స్ 13వ నంబరు రోడ్డులోని ఒక అపార్టుమెంటులో, అందరూ చూస్తుండగా ఓబులురెడ్డిని; అతని అనుచరు లిద్దర్ని పరమ పాశవికంగా కొడవళ్లతో తెగ నరికి; రక్తపు టేరులు ప్రవహింప జేసి; నిర్భయంగా, నింపాదిగా వెళ్లిపోయారు హంతకులు. ఈ దారుణ హత్యాకాండ జరిగి మూడురోజులు గడుస్తున్నా ఇప్పటికి ఒక్క హంతకుడ్ని పట్టుకోలేదు ప్రభుత్వం. పార్లమెంటులో కాంగ్రెస్ వారులు రభస సృష్టించినా, సాక్షాత్తు పివి నరసింహా రావు నోరు విప్పి దేవగౌడ ప్రభుత్వాన్ని పడగొడతానని బెదరించినా రాష్ట్ర ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదు.

ఓబుల రెడ్డిని చంపింది, తెలుగు దేశం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర అనుచరులేనని పోలీసుకు తెలుసు; మనసు పెట్టి పని చేస్తే హంతకు లెవరో కనిపెట్టడం వారికి పెద్ద కష్టం కూడా కాదు. కాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా రంటే హంతకులకు ప్రభుత్వ రాజకీయ ఆశ్రయం లభించిందనే భావించాలి.

ఇటువంటి రాజకీయ హత్యలు గత మూడు నాలుగు నెలల నుంచి సర్వ సాధారణమై పోయాయి. అనపర్తిలో ఒక కాంగ్రెస్ వారిని, అతడి కుమారుడ్ని పట్టపగలే నరికి చంపారు. ఈ హత్యతో తెలుగు మంత్రి సింహాద్రి సత్యనారాయణకు సంబంధం వుందని వినికిడి.

గుడివాడలో పిన్నమనేని బాలకృష్ణ అనే యువ కాంగ్రెస్ నేతనూ బజారు మధ్యలో కిరాతకంగా చంపారు. కర్నూలులో కాంగ్రెస్ నాయకుడు మద్దూరు సుబ్బారెడ్డిని ఆర్‌టిసి బస్టాండులో అంతం చేశారు. తెలంగాణాలోని పలు జిల్లాలలో గ్రామ సర్పంచ్ స్థాయి కాంగ్రెస్ వారులను పొట్టన పెట్టు కుంటున్నారు. ఈ హత్యలన్నీ తెలుగు దేశం వారులే చేయడం ఒక గమనించ దగిన అంశమైతే; ఒక్క హత్యలోనూ హంతకులు పట్టుబడ కుండా తప్పించు కోవడం మరీ విశేషం. ఇప్పటి ఓబుల రెడ్డి హంతకులకూ అదే రీతిలో రాజకీయ ఆశ్రయం లభిస్తుందని భావించవచ్చు.

ఎంతో దుర్మార్గమైన ధోరణి ఇది. చంపడం, కాళ్లు చేతులు తెగ నరకడం వంటి ఆటవిక కృత్యాల ద్వారా రాజకీయాధికారం సుస్థిరం చేసుకో వాలనుకొనే దుష్ట సంస్కృతిని ప్రవేశ పెట్టడం గర్హనీయం. అది ఆత్మహత్యా సదృశ్యం కూడా!

రాయలసీమ ముఠా కక్షల రావణ కాష్టం చల్లార్చ చూసిన ప్రయత్నించ వలసింది పోయి, వాటిని ఆసరాగా తీసుకొని తమ పార్టీ పలుకుబడిని పెంచు కోవడానికి చూడడం చంద్రబాబు చేస్తున్న పెద్ద తప్పు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని వందలాది గ్రామాలు అర్థం పర్థం లేని కక్షలతో మృత్యు కూపాలుగా మారి వున్నాయి; బీడు వారిన రాయలసీమ రాతినేలలో వానచినుకులు పడని ప్రదేశమైనా వుండవచ్చుగాని, రక్తపంకిలం కాని చోటు లేదు. ఆటవికత, కిరాతకత్వం, రాక్షసత్వం మూర్తీభవించిన జనారణ్యం అది. వారికి రాజకీయ ప్రాపకం, ప్రోత్సాహం లభిస్తే ప్రతి గ్రామంలోనూ రక్తపుటేర్లు ప్రవహిస్తాయి.

ఏ ఉద్దేశ్యంతో చేస్తున్నప్పటికీ – చంద్ర బాబు తన వింత పోకడలు మానుకోవడం; మానుకొనేటట్లు ఆయనపై ఒత్తిడి తేవడం అవసరం. హింసను, హత్యాకాండలను పిరికితనంతో రాజకీయ ప్రత్యర్థులు సహిస్తారేమో కాని, ఆంధ్ర ప్రజానీకం సహించదు. ప్రజాస్వామ్య విలువలకు పట్టం కట్టి తెలుగు గడ్డపైన నరమేధంతో రాజకీయాధికార మేడలు నిర్మించాలను కోవడం అవివేకం.

చంద్ర బాబు ఇప్పటికైనా వరుస బెట్టి జరిగిన ఈ హత్యలపై పోలీసు దర్యాప్తును పటిష్టంగా జరిపించి, హంతకులను జైళ్లలో పెట్టించడం అవసరం. ఒక నేరం జరిగినప్పుడు దానిపై చర్య వుంటేనే రెండవ నేరం చేయడానికి భయపడతారు. నిష్క్రియా లౌల్యంతో ఉదాసీన వైఖరి అవలంబిస్తే ప్రతి ముఠా నాయకుడూ తన కత్తులకు ఉత్సాహంగా పదును పెడతారు. కర్నూలులో మద్దూరు సుబ్బా రెడ్డి హత్య జరిగినప్పుడే పోలీసు కఠినంగా వ్యవహరించి వుంటే ఓబుల రెడ్డిని చంపడానికి హంతకులు తటపటాయించి వుండేవారు. అక్కడ చర్య లేదు కాబట్టే ఇక్కడ వీరికి ధైర్యం ఏర్పడిందను కోవాలి. ఈ నిజం ముఖ్యమంత్రి, పోలీసు ఉన్నతాధి కారులు గ్రహించాలి.

జమీన్‌రైతు

26-7-46

పేజీలు: 8 వెల: 0-1-6

నెల్లూరు ముచ్చట్లు

జమీన్‌రైతుకు నోటీసు

జిల్లా కాంగ్రెస్ ఎలక్షను ఆఫీసరు బత్తిన రామకృష్ణారెడ్డిగారు మానం నష్టానికి నోటీసు ఇచ్చినట్లు నగరజ్యోతి 16వ తేది సంచికలో మాజీ ఇంద్రగంటి ఎడిటర్ ప్రకటించారు. కేసరి 18వ తేది సంచికలో 19వ తేది నోటీసు ఇచ్చినట్లు ప్రకటించినది. కాని అట్టి నోటీసు యేదీ జమీన్‌రైతు కార్యాలయంలోకి ఇంత వరకు అడుగు పెట్టలేదు. అట్టినోటీసే వస్తే తక్కిన అక్రమాల జాబితా కూడా పాఠకులకు అందజేస్తాము.

నగరజ్యోతి

కలలో ఉన్న పద్మనాభయ్య తండ్రికి స్వప్నంలో నగరజ్యోతి కన్య సాక్షాత్కరించి భోరున ఏడ్చిందట. కాబట్టి కంటి నీరు చనుకట్ల వయిబడవేల యేడ్చెదే -

నిజదార సహోదర పోషణార్థమై-

అకటకట గొనిపోయి అల్ల కిరాత కీచకుల కిమ్మ త్రిప్పిగనమ్మా-

అని పద్మనాభయ్య ఓదార్చి ఇంద్రగంటి చేతి నుండి కుదుగంటి చేతిలో పెట్టినట్లు తిమ్మరాజా సుతానికి గతజ్యోతి కలవచ్చిందట

జయివ్వాళ్ళో! నగర జ్యోతి

మిస్‌యూక్ జే తున్నట్లు అర్థం.

సూరంపూడి శ్రీహరి రావు రాక

వెనుక రైలు గొలుసు లాగి, సత్యాగ్రహం జరిపి, నిన్న మొన్న బళ్లారి రైలు సూపరింటెండెంట్ మీద దావా జరిపి విజయం పొందిన సూరంపూడి శ్రీహరిరావు గారు విదేశీ యాత్రకు వెళ్లుతూ, నెల్లూరు వచ్చారు. వారి ఉపన్యాసాలు 25,26,27,28 తేదులు సా.6గం.కు కాలేజీ హాల్లో ఉంటాయి. వినతగినవి; వినండి.

అల్లూరి సత్యం రాక

28సా. 6 గం.కు కాలేజీ హాలులో ఆంధ్రా డే జరుగును. సభాధ్యక్షులు సూరంపూడి శ్రీహరిరావు గారు; ఉపన్యాసకులు అల్లూరు సత్యనారాయణరాజా. మీరంతా వస్తారుగదా!

50 ఏళ్ళ క్రితం ఈ వారం

రంగనాథకుమారి అరెస్టు.

నెల్లూరు డ్రా మా యాక్ట్రెస్ రంగనాథకుమారి, రంగుల చినవెంకట సుబ్బయ్య కుమార్తె తాలూకు 6 సవర్ల బంగారు గొలుసును తస్కరించి బంగారు వెంకటసుబ్బయ్య శెట్టి వద్ద రు.250లకు కుదువ బెట్టినదని పోలీసులు పట్టి కలిదినం అరెస్టు చేశారు.

కొరవ 10 పేజీలో

కృష్ణ నీళ్లు తేలేని నాయకులను ఆంధ్ర రైతాంగం క్షమించదు!

కృష్ణానదిపై కర్ణాటకలో నిర్మిస్తున్న ఆల్‌మట్టి డ్యామ్‌కు వ్యతిరేకంగా మన నాయకుల నుంచి పత్రికల్లో ప్రకటనల జోరు తప్ప పోరాట జోరు కన్పించడం లేదు. గత రెండు వారాలక్రితం జమీన్‌రైతులో వ్రాసినట్లు యిది సి.ఎల్.పి నాయకుడు పి.జనార్దనరెడ్డి ఒక్కడిదిన్కవరికాదు. అధికారంలో వున్నప్పుడు కాంగ్రెస్ గాని, తెలుగుదేశం గాని ఈ సమస్యను సీరియస్‌గా పట్టించు కొన్నది లేదు. అవతల రాజకీయ పక్షాన్ని ఇబ్బంది పెట్టే ప్రచారంగా మాత్రమే ఇన్నాళ్లు ఉపయోగించు కొంటూ వచ్చారు. కాని కన్నడిగులు మాత్రం నాపక్రింద నీరులా తమ ఎత్తుగడలను విస్తరిస్తూ వచ్చారు. ఇప్పటికైనా మించి పోయింది లేదు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలూ ఏకమై పోరాడితే ఆల్‌మట్టి సమస్య పరిష్కారం కాకపోదు. కేంద్రం సహకారంతో ఉభయ రాష్ట్రాలకు యోగ్యమైన ఒప్పందం కుదరకపోదు. కర్ణాటక తమిళనాడులు కృష్ణా, కావేరి జలాలవిషయంగా పార్టీ రహితంగా రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా కృషి చేస్తుంటే మన నాల్గింటా పార్టీ గిమ్మిక్ నుండి బయట పడలేక పోతున్నారు. కృష్ణా జలాల సాధనకు [illegible] కరణ్యం. కృష్ణా జిల్లాను బీడు పెట్టే రాజకీయ కృషీవలులను ఆంధ్ర రైతాంగం ఎన్నటికీ క్షమించదు.

విశాఖపట్నం ఎం.రామమూర్తి

ఇది ప్రభుత్వ వైఫల్యం!

1967 ప్రాంతంలో తమిళ నాయకుడు అన్నాదురై రూపాయికి కిలో బియ్యం అనే నినాదాన్ని లేవదీసారు. అయితే అది అమలు కాలేదు. కాని 1983లో ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం నినాదాన్ని లేవదీశారు.

జనవాణి

అప్పటి నుంచి రాష్ట్ర ఖజానాకు దుస్థితి దాపురించింది. రాష్ట్రంలోని కుటుంబాలకు మించి రేషన్ కార్డులను ప్రభుత్వం ధారాళంగా పంపిణీ చేసింది. రేషన్ బియ్యం వల్ల బాగుపడిన కుటుంబాలలో డీలర్లు, రెవిన్యూ పౌరసరఫరా శాఖాధికారులు ఎందరో వున్నారు. సామాన్యులం ఈ పథకం వల్ల లాభపడింది స్వల్పం. పురిమారే [illegible] మద్య నిషేధం రాష్ట్ర ఖజానాకు [illegible] 1994 నుంచి వివిధ దొల్ల విఫలమవుతూ వుంది. ప్రభుత్వం వీటిని సమీక్షించకుండా గుడ్డిగా నిషేధాన్ని అమలులోకి తెచ్చింది. దీనివల్ల అక్రమ వ్యాపారం పెచ్చు పెరిగిపోయింది. ప్రభుత్వం ఏ దశలోనూ దీన్ని అరికట్ట లేకపోయింది. ఈ రెండు పథకాలపై ప్రభుత్వం మళ్లీ చర్చ ప్రారంభించింది. ఈ పని పథకాలు ప్రారంభించే ముందు చేసుంటే బాగుండేది. ఇక ముందు మేనిఫెస్టోలు, ఎన్నికల వాగ్దానాలను దృష్టిలో వుంచు కోకుండా ప్రతి పథకాన్ని ముందు సమీక్షిస్తే బాగుంటుంది.

నెల్లూరు బి.వి.రాధాకృష్ణయ్య

ఆల్‌మట్టి అన్యాయం!

బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కృష్ణానది నీటిలో ఆంధ్ర ప్రదేశ్ 800, కర్ణాటక 700, మహారాష్ట్ర 560 టి.ఎం.సీల నీరు వాడుకోవడానికి దామాషా హక్కు వుంది. ఆ దామాషా ప్రకారం కర్ణాటక ప్రభుత్వం కృష్ణానది పైన ఆల్‌మట్టి వద్ద నిర్మించే డామ్ ఎత్తు 1690 అడుగులకు మించరాదు. కాని కర్ణాటక 1720 అడుగుల ఎత్తున నిర్మించ పెట్టడం బచావత్

కొరవ 10 పేజీలో

మంచిరకం ఎన్నుకొని, సరైన సస్యరక్షణ చేస్తే...

వరి సాగూ లాభాల పంట పండిస్తుంది!



నెల్లూరు రాధా థియేటర్ దగ్గర సిమెంట్ రోడ్డును కంకుస్థాపిస్తున్న మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి, కౌన్సిలర్ పి. విజయకుమార్ నాయుడు; ప్రక్కన కొత్త చుట్టరికపు సంతోషమా పుంకోలేక సందరంగా కన్పిస్తున్న పాత స్నేహితుడు పత్తి రవీంద్రబాబు!

సార్వా (ఖరీఫ్) పంట కాలంలో, మన జిల్లాలో కాలువలు, ఫిల్టరు పాయింట్లు, చెరువులు, బావుల క్రింద సుమారు 80వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరిసాగు చేస్తున్నారు. అటు ఎకరాలు వరిపంట, ఇటు చెరువుల క్రింద రబీ పంటలతో పోల్చితే ఖరీఫ్ పంట కాలంలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఎకరానికి దిగుబడి అధికంగా; అంటే రెండున్నర నుంచి మూడు టన్నుల వుంటుంది. అక్కడక్కడా కొంత మంది రైతులు ఇంతకన్నా హెచ్చు దిగుబడులను సాధించారు కూడా.మనవైతాంగానికి లభ్యమయ్యే సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిగణనలోనికి తీసుకొన్నట్లయితే ఈ సార్వా (ఖరీఫ్) పంటకాలంలో వరి దిగుబడులను ఇంతకంటే అదనంగా పెంచేందుకు అవకాశాలున్నాయి. అందుకు ప్రధానంగా గమనింపవలసిన అంశాలు రెండే రెండు;అవి.

* వివిధ పరిస్థితులకు అనువైన వరి వంగడాలను ఎంపిక చేసుకొని సాగు చేయటం.

* సాగుచేస్తున్న రకాన్నుంది

డా. పి. రాఘవరెడ్డి
రైస్ బ్రీడర్
నెల్లూరు వరి పరిశోధనాస్థానం

అధిక దిగుబడులను సాధించేందుకు మెలైన యాజమాన్య పద్ధతులను పాటించటం. ఇందులో ముఖ్యంగా రైతాంగం క్రింది విషయాలపై శ్రద్ధ చూపటం చాలా అవసరం.

- నారు మడిలో సస్యరక్షణ.
- పొలమంతా మొక్కల సాంద్రత (సంఖ్య) ఒకే విధంగా ఉండేటట్లు చూడటం.
- సేంద్రీయపుఎరువులు పచ్చిరొట్ట ఎరువుల వాడకాన్ని వృద్ధి చేయటం.
- పైరుకు అవసరమైన రసాయనిక ఎరువులను సమతుల్యంగా సరైన కాలంలో వాడటం.
- పైరులో కన్పించే సూక్ష్మధాతు లోపాలను సవరించటం.
- కలుపు నివారణ
- సమర్థవంతంగా నీటివాడుక
- అపరాలు మేరకు సకాలంలో

కొరవ 11 పేజీలో

చేపలమార్కెట్ మురికి ఎప్పుడో కొంప ముంచేట్లుంది!

మటన్, చికెన్, ఫిష్ ఫ్రైస్ పేరు వింటుంటేనే నోరూరుతుంది. కాని వీటిని అమ్మే మార్కెట్‌కు అవి అవి తినివెళ్లను ఒకసారి తీసుక వెళితే వాటిపై విరక్తి పుట్టేలానయితే అక్కడే కోసి, చర్మం వలిచి, కడుపులోని చెత్త చెదారాన్ని ముందుండే చిన్నసైజు కాలువలో పోసేస్తున్నారు. వారం వారం మునిసిపల్ మార్కెట్ చుట్టూ వెలసి వుండే చికెన్ వ్యాపారులు మరోరకమైన పురానా మాసం చేస్తున్నారు. కోసి వ్రేలాడ తీసిన కోళ్లకు నీటిని నిరంజి ద్వారా ఎక్కిస్తారు. దినివల్ల కోళ్ల తొడలు లావుగా కన్పిస్తాయి. ఆశపడి వీటినితీసుకెళ్తే పొయ్యి ఎక్కాక అరకేజీ మాంసానికి 250 గ్రాముల మాంసం మాత్రమే మిగులుతుంది. మార్కెట్‌లోని అవశేష పదార్థాలన్నీ ప్రక్కనేవున్న కాలువలో వేయడం వ్యాపారులకు అలవాటై పోయింది. దీనివల్ల ఆ మార్గాన మూలాపేట, చిన్నబజారుకు వెళ్లే వారు ఈ దుర్గంధాన్ని భరించలేక పోతున్నారు. మునిసిపల్ మార్కెట్ ఆనుకొని రైతుబజార్లులో ఆధునిక కబేళాకు కోట్లాది రూపాయల నిధులు మంజూరైనట్లు

కొరవ 11 పేజీలో

మురుగు నీటిలో తేలియాడే కుళ్లిన మాంస ఖండాలు; శుభ్రం చేయని చేపల మురికితో దుర్గంధం వ్యాపించి, లోపలకు వెళ్తే భళ్లున వాంతి వచ్చేస్తున్నది; ఈ మురికి వదల గొట్టకుంటే అంటు వ్యాధులు తప్పవు!

కల్తిజగుప్స ఏర్పడిముప్పాతిక మంది ఆకారులై పోతారు. అంతగలీజుగా, గబ్బుగబ్బుగా మారి అక్కడి పరిస్థితి ఎలుచూసినా మురికి, ముక్కులు పగిదుర్గంధం; ఈగలు జామ్మని ముసురుకొని వుంటాయి. క్రిందంతా ఐరదనీటి ప్రవాహం. మాంసం కడిగిన నీళ్లు వెళ్లాందుకు సరైన డ్రైన్ వసతి లేకపోవడంతో అవి అక్కడే నిల్చిపోయి, మురుగు గుంటలు ఏర్పడి వున్నాయి. తినిపారేసిన మాంసం ముక్కులు, తోళ్లు కుళ్లిపోయి కంపుకొట్టు వాటిపై తేలుతుంటాయి. అలవాటులేని వాళ్లు లోపలికి అడుగుపెడితే కడుపు త్రిప్పి, ధర్మున వాంతి వచ్చేస్తుంది. ఇంత అపరి శుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాల విక్రయం జరగడం ఘోరం. మునిసిపాలిటీ కళ్లు తెరవకుంటే ఏదో ఒక రోజు టౌన్‌లో అంటువ్యాధులు ప్రబలడం ఖాయం. మార్కెట్‌లో చాలా ఏళ్ల క్రితం నిర్మించిన ఒకే ఒక పెద్ద మాంసం, చేపలు అమ్మే వ్యాపారుల అవసరాలకు ఏమాత్రం సరిపోక పోవడంతో వ్యాపార మంతా ప్లాట్ ఫ్లాట్‌ఫారంపైనే నడుస్తుంది. హెల్త్ ఇన్‌స్పెక్టర్లకు మాంసం పొట్లాలు ఉచితంగా అందడంతో వారిలో ఏ ఒక్కరు మార్కెట్ వైపుకే రారు. ఈ అలుసుతోవ్యాపారులు రోగిష్టి జీవులను కొసేస్తున్నారు. మేక మాంసాన్ని పొట్టేలు మాంసం రేటుకు అమ్మి పొమ్ము చేసుకొంటున్నారు. తూకంలో కూడా మోసమే. మాంసాన్ని కొద్దిపొరిటిల్లో పెట్టి రెండు, మూడు రోజులమ్మడం దినే చర్యగా మారివుండిక్కడ. వీటిని అడ్డుకొనేవారు లేరు. చేపలు, రొయ్యల వ్యాపారం చేసేవారూ ఇదే దారిలో సాగుతున్నారు. తప్పురు తూకాలతో, ఐసులోపెట్టివెడిపోయిన చేపల వ్యాపారాన్ని నిరాటంకంగా సాగిస్తున్నారు.

మార్కెట్‌లో చేపలు తోమించు కొనేందుకు కనీనవసతులు లేవు. పేరుకు పోయిన దుర్గంధం మధ్య చేపలను శుభ్రం చేయించడం - కొరి అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమే! మురికి, మురుగులతో పాటు పట్టి వుండే ఆ రాళ్ల పైన చేపలను తోమితే వుండే మురికి వదలడం సంగతి దేవుడెరుగు, లేనిరి అంటు కొంటుంది.

కోర్టు భవనాల కాంట్రాక్టులో అర కోటికిపైనఅవినీతి!

కంట్రాక్టర్‌తో రాష్ట్ర భవనాల శాఖాధికారులు కుమ్మక్కు కావడంతో లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమై పోతున్నదని సర్వేపల్లి మాజీ శాసనసభ్యుడు నివి శేషారెడ్డి ఆరోపించారు. 22తేది ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ ఈ అవినీతి అంతా కోర్టు భవనాల నిర్మాణ విషయమై జరగడం ఆశ్చర్య పడాల్సిన విషయమన్నారు. కోర్టు భవనాల నిర్మాణానికి 94ల్ల 97.23లక్షల ఎస్టిమేషన్ కాస్టతో 8.05 శాతం అధిక మొత్తంతో ముక్కు కోటేశ్వరరావు అనే వ్యక్తికి కాంట్రాక్ట్ ఇచ్చినట్లు చెప్పారు. కాని కాంట్రాక్టర్ లాభదాయకమైన ఇటుక పని మాత్రమే చేసి వూరుకొన్నాడట. మళ్లీ ఆర్‌అండ్‌బి అధికారులు ఈ పనికి రీటెండర్ పిలువగా, బినామీ పేరుతో 80శాతం అధికమొత్తంతో కోటేశ్వరరావు ఈ పనిని తిరిగి పొందినట్లు నివి ఆరోపణ. దినికి

నెల్లూరు సంగతులు

కారణం జిల్లాలోని అధికారపార్టీ శాసనసభ్యులు, మంత్రులేనని శేషారెడ్డి వాదన. ప్రభుత్వానికి నష్టం చేకూర్చిన ఈ కాంట్రాక్టరుకి 57.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న జ్యూడిషియల్

కొరవ 8 పేజీలో

ఉద్యమం పేరుతో ఇళ్లపైదాడి- అయ్యవార్లబోదిబో!

ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులు కళాశాల పనివేళల్లో ట్యూషన్లు చెప్పడం, కోచింగ్ సెంటర్లలో పనిచేయడాన్ని ఎవ్వరూ సమర్థించరని సర్వోదయ కళాశాల టీచర్ల అసోసియేషన్ ఒక ప్రకటన చేసింది. కాని ట్యూషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా విద్యార్థులు, అధ్యాపకుల ఇళ్ల మీద దాడి చేయడం, అసభ్యపదజాలాన్ని ఉపయోగించడం క్షమించరాని విషయమని , వారు అంటున్నారు. లెక్చరర్లను నేరస్తులుగా, రాతి పీటర్లుగా చిత్రిస్తూ వీడియోలు, ఫోటోలు తీయడం, ప్రజాకోర్టులు

సర్వోదయ పైనే ఎందుకు కక్ష అని ప్రశ్నిస్తున్నారు!

నిర్వహిస్తామనడం అప్రజాస్వామిక చేర్యలని;అధ్యాపకులు తప్పు చేస్తూ ఉంటే ప్రజాస్వామ్య పద్ధతుల్లో అందోళన చెయ్యడం మంచిదికాని, ఆసాకుతో అయ్యవార్లను వేధించడం తక్షణం మానుకోవాలని వీరు కోరారు. సర్వోదయ కాలేజీపైనే దృష్టి కేంద్రీకరించి కాలేజిని మూసివేయాలని ప్రకటన లిస్తున్నారని;ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.నరసింహం, టి.రామమోహనరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

తమ స్మగ్లింగ్ సారాయి ఎత్తుకెళ్లారనే కినుకతో ఆర్‌పిఎఫ్ జవాన్లు రైళ్లు ఆపించి, రచ్చ చేయించి ఎక్సైజ్ సిబ్బందిని ఏడ్పించేశారు!

గూడూరు రైల్వే స్టేషన్ సారాసమరకేంద్రమైంది!

గూడూరు ఎక్సైజ్ పోలీసులకు,రైల్వే పోలీసులకు ఒకరంటే మరొకరికి పడదు. స్మగ్లింగ్ సారా పట్టుకోవడంలో పంచుకోవడంలో వారికి తరచూ పేచీలు వస్తున్నాయి. 22తేది గుమ్మడిపూడి - ఒంగోలు ప్యాసింజర్ రైలులో జరిగిన చిన్న గొడవను రైల్వే పోలీసులు పెద్దదిచేసి ఎక్సైజ్ పోలీసులపై తమకున్న కక్ష తీర్చుకొన్నారు.ఈ గొడవ వల్ల స్టేషన్‌లో రైళ్లు రెండు గంటల పాటు నిలిచిపోయాయి. ప్రకాశం జిల్లా కావ్వికుంట గ్రామానికి చెందిన వి.జాకబ్ అనే పాస్టర్ కుటుంబ సమేతంగా ప్యాసింజర్ రైలులో గుమ్మడిపూడికి వెళ్తుండినాడట; రైలు గూడూరులో ఆగగానే టెకింగ్ డ్యూటిలో వున్న ఒక ఎక్సైజ్ హోమ్‌గార్డు పాస్టర్ సూటికేసు సోదా చేయబోయారు. పాస్టర్ అందుకు అభ్యంతరం చెప్పి నీ బతెంటి కార్డు చూపమని ప్రశ్నించడంతో హోంగార్డు కోపం నెత్తికెక్కింది. వెంటనే బోగీ దిగి ప్రక్కబోగీలో యూనిఫాంలో వున్న ఇద్దరు కానిస్టేబుళ్లను తన వెంటతీసుకొచ్చాడు. వారికి పాస్టర్‌ను మాటమాట పెరిగింది. కానిస్టేబుళ్లు తమ సహజ ధోరణిలో పాస్టర్ చొక్కా పట్టుకొని రైలు మెంది లాగి బిట్లో ఎక్కించుకొని స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఇది గమనించిన ఆర్.పి.ఎఫ్ పోలీసులు పాస్టర్ కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి వాళ్లను రెచ్చగొట్టారు. పలువురు స్థానికులను కూడా రెచ్చగొట్టడంతో వారంతా రైల్వే స్టేషన్ చేరి గంటల పాటు రైళ్లను ఆపివేశారు. ఆర్.పి.ఎఫ్ పోలీసులే జిల్లా ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియ జేయడంతో వారంతా గూడూరుకు వచ్చారు. ఎక్సైజ్ అధికారులు హోంగార్డును అప్పటికప్పుడు ఉద్యోగం నుంచి తొలగించారు. ఎక్సైజ్ కానిస్టేబుళ్లపై విచారణ జరిపిస్తానన్నారు. ఈ గొడవకు అసలు కారణం ఆ ముందు రోజు రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ పోలీసులకు దొరికిన 143పర్యం బాటిళ్ల సంటున్నారు. ఆ బాటిళ్ల రవాణా చేస్తుండిన ముద్దాయి మాత్రం దొరకలేదు. అవి గూడూరు ఆర్.పి.ఎస్. పోలీసులవని; తమ సరకు పట్టుకున్నారనే కక్షతో ఉడికి పోతుండినారు. ఎక్సైజ్ కానిస్టేబుళ్లపై ఇట్లా కక్ష తీర్చుకున్నారని తెలుస్తుంది! ఈ గొడవలో ఆర్‌పిఎఫ్ ప్రమేయాన్ని నిర్ధారిస్తూ ఎస్‌బిని నస్పెండ్ చేశారు. ఏది ఏమైనా మద్యం పంచుకోవడంలో పోలీసుల మధ్య వర్గాలు ఏర్పడడం శోచనీయం.

జిల్లా వార్తలు

అనంతసాగరంలో లైసెన్సులేని డ్రైవర్లు

అనంత సాగరం మండలంలో ఎక్కువ శాతం వాహనాలను లైసెన్సులేని డ్రైవర్లు నడుపుతున్నారు. మండలంలో ట్రాక్టర్లు, జీపులు అనధికారికంగా భారీ సంఖ్యలో తిరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో లైసెన్సు వున్న డ్రైవర్లను వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. వీరికి సరైన అనుభవం

కొరవ 7 పేజీలో

మృత్యురహదారిగా రాపూరు ఘాట్‌రోడ్డు

నెల్లూరు - కడప జిల్లాలను కలిపే రాపూరు ఘాట్ రోడ్డును వెడల్పు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఘాట్ రోడ్డులో 6 కిలోమీటరు నుంచి రాయి నుండి 7 కిలోమీటరు వరకు అనేక మలుపులున్నాయి. ఎదురుగా ఏ వాహనం వస్తుందన్న విషయాన్ని గ్రహించే లోపే ప్రమాదాలు జరిగి పోతున్నాయి. గతంలో కడప జిల్లా నుండి ఈ రూటులో ట్రాఫిక్ అంతంత మాత్రంగానే వుండేది. ఇప్పుడు రోడ్డు శుద్ధంగా ఉండడం వల్ల ట్రాఫిక్ ఎక్కువయ్యింది. ట్రాఫిక్‌కు అనుగుణంగా మలుపుల్లోని కొండ చరియలను కొట్టించి రోడ్డును వెడల్పు చేస్తే ప్రమాదాలు తగ్గుతాయి.

యువజన సంఘాలకు ఆహ్వానం!

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో యువతకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు కీలకమైన స్థానాన్ని కల్పించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేందుకు రిజిస్టర్ అయ్యి, ఉత్సాహంగా పనిచేస్తున్న యువజన సంఘాలు, సేవా సంస్థలు సిద్ధంగా ఉన్నట్లయితే, వారివివరాలను జిల్లా యువజన కేంద్రంలో నమోదు చేసుకోమంటున్నారు. పూర్తి వివరాలను జె.యు.కె.ప్రసాద్, జిల్లా యువజన సంక్షేమ అధికారి, ఏసి సుబ్బారెడ్డి స్టేడియం, నెల్లూరు -4 చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చు.

మలుపులు తగ్గించి ప్రాణాలు కాపాడండి!

ముగిసిన నాణాల ప్రదర్శన

వాయుదూపేటలో యువచైతన్య వేదిక 20తేది ఏర్పాటు చేసిన పాత నాణాల ప్రదర్శన విజయవంత మైంది. అనూహ్యంగా జిల్లా వ్యాప్తంగా పలువురు కొల్సాహులు విచ్చేసి తాము సేకరించివున్న నాణాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాయుదూపేట ఎమ్మెల్యే నైప్రభాకరరావు పాల్గొని మాట్లాడుతూ ఈనాటి ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠశాలల పుస్తకాలను బట్టీ పెట్టడానికి పరిమితం కాకూడదన్నారు. రాజగోపాలపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.కృష్ణారావు, చైతన్య వేదిక కార్యదర్శి ఎం.సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

మంచికి మారుపేరుగా ఎందరికో విద్యాదానము చేసి, ఎన్నో సంస్థలలో గౌరవ పదవులను అలంకరించి అందరి మనస్సులను ఆకట్టుకొని వారి ప్రేమానురాగములను మా అందరికి అందించిన నిగర్వి, నిరాడంబరులు.



కీ.శే. గట్టుపల్లి సుబ్రహ్మణ్యంగారు

దైవసాన్నిధ్యము చేరి 29-7-96 నాటికి రెండు సంవత్సరములు అయినది. వారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో శ్రద్ధాంజలి ఘటించుచున్నాము.

భార్య – శ్రీమతి లలితాంబ

కుమారులు – కోడళ్ళు		కుమార్తెలు – అల్లుళ్ళు	
ఆదిశేషయ్య	– అన్నపూర్ణ	శ్రీమతి శాంత(U.S.A)	డా. విశ్వనాథం (U.S.A)
శ్రీనివాసమురళీకృష్ణ	– లలిత	కుమారి జయలక్ష్మి	
జయచంద్ర	– శారద	శ్రీమతి నాగమణి	లక్ష్మీనరసయ్య
మరియు మనుమలు, మనుమరాండ్రు		వసంతలక్ష్మి	ప్రభాకర్ బాలాజీ

నెల్లూరు చుట్టుపట్ల
విమర్శకుడు

కాంగ్రెస్ పరువు తీసిన పాల సంస్థ ఎన్నిక

నెల్లూరు జిల్లా డైరీ ఛైర్మన్‌గా తెలుగు దేశం నాయకుడు శ్రీ ఎం. గోపాల కృష్ణయ్య చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆయనతో పాటు పన్నెండు మంది డైరక్టర్లు నిర్భయంగా గెల్చారు.

పాల సంస్థకు ఎప్పుడో రెండేళ్ల నాడే ఎన్నిక జరగ వలసి వుండింది. అప్పుడు కాంగ్రెస్ – తెలుగు దేశాల మధ్య పోటా పోటీ పరిస్థితి ఏర్పడి వుండింది. అయితే ఓడిపోతామనే భయంతో తెలుగు దేశం వారలు చివరి నిముషంలో ఎన్నిక నిలిపి వేయించారు. గోపాల కృష్ణయ్య చౌదరి పర్సన్ ఇన్‌చార్జిగా నామినేషన్ తెచ్చుకున్నారు. కాంగ్రెస్ తరఫున అభ్యర్థిగా ప్రచారం చేసుకొన్న బెజవాడ సురేష్ రెడ్డి దానిపై కోర్టుకు వెళ్లడంతో హైకోర్టు ప్రభుత్వాన్ని చీవాట్లు పెట్టి ఎన్నిక జరిపించమని ఆదేశించింది. దానితో ఎన్నిక ప్రకటించారు.

ఐదేళ్ల నుంచి కాంగ్రెస్ తరఫున పాల సొసైటీ తన స్వంత విషయంగా పరిగణించే వాడు బెజవాడ సురేష్ రెడ్డి; అప్పుడూ అంతే అనుకొని తతిమా కాంగ్రెస్ వారులందరూ ఆదమరచి వుండినారు. తీరా నామినేషన్ల ముందు రోజు కలదెలుసుకొని చూస్తే సరికి సురేష్ రెడ్డి అయిపు లేడు. వెతికి పట్టి, ఇదేమి చోద్యమయ్యా బాబూ అంటే మాగుంట పెద్దల నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు – అందుకని నేను ఇంటి నుంచి బయటకు రాలేదు అని చెప్పాడు. అప్పుడు పరుగులు పెట్టి వేరే అభ్యర్థిని అన్వేషించ బోయేసరికి నామినేషన్ల ఘట్టం ముగిసి పోయింది. మెజారిటీ వుండీ కాంగ్రెస్ పార్టీ ఈ సంస్థను తెలుగు దేశానికి ధార పోసింది.

సిరిగల వారి రాజకీయాలు పార్టీ అధికారంలో వున్నంత వరకే పరిమితం; వారిని నమ్ముకొంటే పార్టీ పరువు గంగపాలు కావడం ఎప్పుడైనా సహజమే!

మునిసిపల్ రిక్విజిషన్

నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకా నంద రెడ్డిని ఉడకాడించ డానికి మంత్రి రమేష్ రెడ్డి వీరాభిమానులు, మాగుంట సైనికులు కలిసి కత పోరుతున్నారు. కాని అలివి కావడం లేదు. తాజాగా వారందుకు రిక్విజిషన్ మీటింగ్ అస్త్రం ఎన్నుకున్నారు. దేశం, సిపిఎం, మాగుంట వైపిక బృందం కలిసి 33 సంతకాలు పెట్టి ఒక నోటీసు ఇచ్చారు. ఆ మధ్య నిరాక జరిపిన రాష్ట్ర మునిసిపల్ ఛైర్మన్ల సదస్సు ఖర్చుపై విజిలెన్స్ దర్యాప్తు జరిపించా లన్నది అందులో ప్రధానాంశం. అయితే చట్ట ప్రకారం

లేకపోవడం, నిబంధనల ననుసరించి వ్యవధి చాలక పోవడంతో అధికారులు నోటీసును త్రిప్పి పంపేశారు.

ఇది అవమానంగా భావించి; మంత్రి, మాగుంట మిత్రులు ఈ రోజు (26 తేది) నెల్లూరులో సమావేశమై, చర్చ జరిపి, తాజాగా మరొక నోటీసు ఇచ్చారు. అందులో సిపిఎం చేరలేదు. మాగుంట వర్గంలోనూ నలుగురైదుగురు అభ్యంతరం. మునిసిపాలిటీలో నియామక, కాంట్రాక్టు కమిటీలకు ఎన్నికలు జరిపించాలని; అదనంగా టౌన్ ప్లానింగ్ వర్క్స్ కమిటీలు ఏర్పర్చాలని కోరారు.

మునిసిపల్ కౌన్సిలర్లు పనులు లేక, పైసలు రాక అపురాపురు మంటున్నారు. ఖజానాలో డబ్బు లేకపోవడం, వివేకా నంద రెడ్డి ఏ పనిలోనూ అవినీతిని అనుమతించక పోవడంతో పాపం కౌన్సిలర్లకు నిద్ర పట్టడం లేదు. గెల్చి ఒకటిన్నరేళ్లయితే ఎన్నిక ఖర్చు కూడా జమ కాలేదన్నది వారి బాధ. అందుకని అర్జంట్‌గా కాంట్రాక్టు కమిటీ, అపాయింట్ మెంట్ కమిటీలు వేయించు కొంటే రాబడి వుంటుందన్నది వారి ఆశ. మునిసిపాలిటీలో 150 టీచరు ఉద్యోగా లున్నాయి. ఒక్కొక్కటి పాతిక వేలకు అమ్ముకున్నా అర కోటి దండక మౌతుంది. కరువు తీరిపోతుంది. వివేక ఒక్కడే ఛైర్మన్‌గా నిర్ణయాలు తీసుకొంటే అమ్మకాలు కుదరవు. అందుకే వారంత ఆరాట పడుతున్నారు.

అవినీతి లక్ష్యం కాకుంటే – చట్టంలో లేని టౌన్ ప్లానింగ్ కమిటీ ఎందుకు ఏర్పర్చాలి? రమేష్ రెడ్డి మునిసిపల్ ఛైర్మన్‌గా వుండిన రోజులలో ఇప్పటి మాగుంట సైన్యాధ్యక్షుడు టౌన్ ప్లానింగ్‌లోని మాధుర్యం బాగా చవి చూచాడు. అందువల్లే ఆయన ఈ ఎత్తు ఎత్తినట్లుంది. ఇటువంటి అవినీతి పరుల ఒత్తిడికి లొంగి కాంట్రాక్టులు, ఇళ్ల ప్లాన్లు విక్రయానికి పెట్టడం మంచిది కాదు.

నిజాయితీ పరులైన కౌన్సిలర్లు పార్టీల కతీతంగా ఈ ప్రయత్నాలను నిరోధించ గల్గితే ప్రజలు హర్షిస్తారు!

మునిసిపాలిటీలో కాంగ్రెస్‌కు చాలినంత మంది కౌన్సిలర్లు లేరు. సిపిఎం, తెలుగు దేశాలదే మెజారిటీ. ఇటువంటి పరిస్థితులలో పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ కౌన్సిలర్లందరూ కలిసి కట్టుగా వ్యవహరించడానికి కాని, చిలికలు పేలికలు కావడం అవమానకరం. మాగుంట వారు ఈ తప్పు ఎందుకు చేస్తున్నారో కాని, దానివల్ల పార్టీకి కాదు, తమకూ నష్టమన్న సంగతి మర్చిపో తున్నారు.

నారాయణ పుణ్యాన వంద మెడికల్ సీట్లు

నారాయణ కోచింగ్ సెంటర్ తరఫున ఈసారి ఎంట్రన్సు ద్వారా వంద మంది విద్యార్థులు మెడికల్ కాలేజీలలో సీట్లను అర్హత పొందారు. అభినందించ దగిన విజయమిది. రాష్ట్రంలో మరే విద్యా సంస్థ కూడా ఇందరు విద్యార్థుల చేత విజయం వరింప జేసి వుండదు.

ర్యాంకుల విషయంలోనూ నారాయణ తన సాంప్రదాయాన్ని నిలబెట్టు కున్నారు. ఆయన దగ్గర తర్ఫీదు పొందిన మంచిర్యాల విద్యార్థి పి. రంజిత్ కుమార్ 7వ ర్యాంకు సాధించాడు. ఈ పిల్లవాడు ఇంటర్మీడియట్ సాగర్ రెసిడెన్షియల్ స్కూలులో చదివాడట. ఎమ్‌సెట్ కోచింగ్ ఇక్కడ తీసుకున్నాడు. అతడి తండ్రి ఉపాధ్యాయుడు; మధ్య తరగతి కుటుంబం. అదృష్ట వంతుడు.

దీనితో పాటు నారాయణకు వందలోపు 9 ర్యాంకులు వచ్చాయి. అందులో 17వ ర్యాంకు కూడా వుంది. ఏలూరుకు చెందిన కెవిఎల్‌వి సుబ్బారావు అనే విద్యార్థి నారాయణ దగ్గరే ఇంటర్, ఎమ్‌సెట్ కోచింగ్ చదివి 17వ ర్యాంకు సాధించాడు. ఆయన తండ్రి కూడా లెక్చరరే!

నారాయణ సంస్థకు గత సంవత్సరం 8వ ర్యాంకు లభించింది; ఈసారి 7వ ర్యాంకు సాధించాడు; అప్పుడు మొత్తం 70 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు పొందారు; ఇప్పుడు వంద మందికి అర్హత లభించింది. సంస్థలో విద్యా ప్రమాణాలు నిలబెట్టడంతో పాటు – వృద్ధి చేస్తున్నా రనడానికి వుదాహరణ ఇది. నారాయణకు మా కంగ్రాచ్యులేషన్స్!

* * *

కోరా కోచింగ్ సెంటర్‌కు కూడా మెడికల్‌లో 6వ ర్యాంకు లభించింది. పి. ప్రవీణ్ కుమార్ అనే విద్యార్థి ఈ ఘనత సాధించి పెట్టారు. వారికీ మా శుభాభి నందనలు.

జిప ఛైర్మన్ అవినీతికి బ్రేక్

నెల్లూరు జిల్లా పరిషత్ అయ్యవార్ల బదలీలను వేలం పెట్టి విక్రయించ దానికి ఛైర్మన్ శ్రీమతి నాగభూషణమ్మ చేసిన కుటిల ప్రయత్నానికి జిప ముఖ్య కార్యనిర్వహణాధికారి బ్రేక్ వేశారు. దాదాపు 600 మంది అయ్యవార్ల దగ్గ 3 నుండి 20 వేల వరకు వసూలు చేసి, బదలీలకు రేట్ అర్డర్లు వేశారట అమ్మ. ఈ విషయమై గతవారం జమీన్ రైతులో వచ్చిన వార్త ముఖ్య మంత్రి దృష్టికి వెళ్లడంతో ఆయన అనధికారికంగా సిఇఓకు డైరక్షన్ ఇప్పించి నట్లున్నారు. సిఇఓ, అమెరికా అదేశా లందుకొని ఛైర్మన్ సేట్ అర్డర్ వేసిన బదలీ లన్నింటినీ నిలిపి వేశారు. అమె, అమె భర్త కలిసి ఈ సందర్భంగా దండిన దాదాపు 30 లక్షల రూపాయలను అయ్యవార్లకు తిరిగి ఇచ్చేస్తున్నారు. డబ్బు పూర్తిగా తిరిగివ్వడం లేదని; ఖర్చుల క్రింద కొంత మినహాయించు కొంటున్నారని అయ్యవార్లు గగ్గోలు పెడుతున్నా రిప్పుడు. అసలివ్వ దిమ్మనారు వారిని.

ఎంత అసహ్యంగా, రోతగా వుంది వ్యవహారం!

జెసి బదిలీ

నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ జెఎస్‌వి ప్రసాద్‌ను హఠాత్తుగా బదలీ చేశారు. ఆయన తమ మాట వినటం లేదని తెలుగు ఎమ్మెల్యేలు ముఖ్య మంత్రికి చెప్పి, బదిలీ చేయించారట. ప్రసాద్ వివాద రహితుడు, ముక్కుసూటి అధికారి. పనిచేసేది, చేయనిది తెలియనంత నిశ్శబ్దంగా కాలం గడిపేశా రాయన. పట్టాదారు పాసు పుస్తకాల తయారీలో చాలా శ్రద్ధ కనపరచి, సిద్ధం చేసి పెట్టారట. 1 తేది నుంచి పంపకం కావాలి. తన చేతితో ఒక్క పుస్తకం పంచ కుండానే వెళ్లి పోతున్నారు.

కొత్త జాయింట్ కలెక్టర్‌గా కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ శ్రీ నాగేశ్వర రావు నియమితులైనారు. కన్‌ఫర్మ్‌డ్ ఐఎఎస్. ఆయన గురించి అంత మంచిగా విన్పడడం లేదు. చూద్దాం – ఎట్లా వుండ బోతారో!

రమేష్ రెడ్డి బర్త్‌డేకి విద్యుత్ గిఫ్ట్

మార్కెటింగ్ మంత్రి శ్రీ రమేష్ రెడ్డి పుట్టిన రోజు – ఈ రోజు (26 తేది). సాయంత్రం టౌన్‌లో పెద్ద పార్టీ జరిగింది. అందుకు తమ గిఫ్ట్‌గా – ఆ ప్రాంతంలో పవర్ కట్ లేకుండా కరెంట్ సరఫరా చేశారు విద్యుత్ అధికారులు. మంత్రి గారి పట్ల భయభక్తులు ఈ రూపంలో ప్రదర్శించు కున్నారన్నమాట.

జర్మనీకి వెళ్తున్న అనంత పద్మనాభ రావు

విజయవాడ ఆలిండియా రేడియో స్టేషన్ డైరక్టర్ డాక్టర్ ఆర్.వి. పద్మనాభ రావు ఆగస్ట్ 2 తేది జర్మనీ బయల్దేరి వెళ్తున్నారు. జర్మనీ, ఇంగ్లాండ్ దేశాలలో రేడియో స్టేషన్ల పనితీరు అధ్యయనం చేస్తారాయన. జర్మనీ ప్రభుత్వం ఆయన్ను భారత దేశం నుంచి ఈ అధ్యయనానికి ఎంపిక చేసింది. నెల రోజుల పర్యటన. అరుదైన అవకాశం ఇది.

పద్మనాభ రావు గారు నెల్లూరీయులు. రెండు దశాబ్దాల సుదీర్ఘ కాలం వివిధ రేడియో స్టేషన్లలో పని చేశారాయన. సాహిత్యాభిమాని; సహృదయ మిత్రులు. ఆయనకు మా అభినందనలు.

నెల్లూరు డాక్టర్‌కు అంతర్జాతీయ గౌరవం

నెల్లూరుకు చెందిన యువ వైద్యుడు డాక్టర్ అల్లాడి మోహన్‌కు అమెరికాలోని అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంస్థలో సభ్యత్వం ఇచ్చారు. చాలా అరుదైన, అద్భుతమైన గౌరవం ఇది. 40 మంది నోబుల్ బహుమతి గ్రహీతలు సభ్యులుగా కలిగిన ప్రతిష్ఠాకరమైన ఈ సంస్థలో సభ్యత్వం లభించడం సామాన్య విషయం కాదు. మోహన్ ప్రతిభకు పురస్కారంగా ఈ గౌరవం లభించింది.



మోహన్ విద్యార్థి దశ నుంచి సరస్వతీ పుత్రుడే. ఎంబిబిఎస్ చదివిన ఆరేళ్లు ఆయనే తిరుపతి విశ్వ విద్యాలయం ప్రథముడు; బంగారు పతకాలన్నీ ఆయనవే. వరుసగా ఆరేళ్లు గోల్డ్ మెడల్స్ సాధించడం ఒక రికార్డు. తర్వాత ఢిల్లీ ఆలిండియా మెడికల్ సైన్సెస్‌లో ఎండి చేసే సమయంలో మోహన్‌లాల్ విగ్ అవార్డు పొందించారు. ఇంత చిన్న వయస్సులో ఈ అవార్డు పొందిన తొలి డాక్టర్ ఆయనేనట. మొన్న మార్చిలో, ట్యూబర్ కలోసిస్‌పై ఆయన సమర్పించిన పరిశోధనా వ్యాసానికి రాజ్‌గరియా అవార్డు, బంగారు పతకం లభించాయి.

నెల్లూరు అడ్వకేట్ శ్రీ అల్లాడి రామన్, శ్రీమతి జనాపతిల కుమారుడు డాక్టర్ మోహన్. అటువంటి సరస్వతీ పుత్రుడ్ని కన్న వారి జన్మ ధన్యమైంది.

చార్మినార్ రైలులో నెల్లూరుకు సీట్లు

నెల్లూరు నుంచి మద్రాసుకు; మద్రాసు నుంచి నెల్లూరుకు ప్రయాణం చేసే వారు ఇంత కాలం స్లీపర్ క్లాస్ కొరకు 7 సీట్లలో



బి.పి.ఎల్. కలర్, పోర్టబుల్ కలర్, బ్లాక్ & వైట్ టి.వి.లు,
టేప్ రికార్డర్లు, వాషింగ్ మెషిన్లు, టెలిఫోన్స్, రిఫ్రిజిరేటర్స్,
ఇతర గృహోపకరణములకు
సేల్స్ & సర్వీస్ మెయిన్ డీలర్

సాయి ఏజన్సీస్
(BPL Exclusive Show Room)
K.A.C. ప్లాజా, R.R. వీధి, నెల్లూరు

BPL



జిల్లావార్తలు

5 పేజీ కొరవ

ప్రమాదాలు అరికట్టేందుకు, కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అమాయకులను వేధిస్తున్న ఎక్సైజ్ శాఖ

మద్యం అమ్మేవాళ్లను దర్జాగా వదిలేస్తూ, అమాయకులను వేధిస్తున్నారు రాపూరు ఎక్సైజ్ సిబ్బంది. రాపూరులో అక్రమ మద్యం ఏరులై పారుతోంది. 400 రూపాయలు చెల్లిస్తే బజారులోని కొన్ని షాపుల్లో మద్యం దొరుకుతుంది. ఈ విషయం ఎక్సైజ్ పోలీసులకూ తెలుసు. కాని వారి జోలికి పోరు. రోజే నెలవెలా వచ్చేమామూళ్లు రావు. పై అధికారుల నుంచి డ్యూటీలు సరిగ్గా చేయడం లేదని వత్తిడి అధికమయ్యేసరికి, ఆకాశ రామన్న ఉత్తరాలు వచ్చాయంటూ కొన్ని ఇళ్లపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు ప్రారంభించారు. కాని ఒక్క చోట కూడా మద్యాన్ని పట్టుకోలేక పోయారు. రాపూరు ఎక్సైజ్ శాఖచర్య పట్ల ప్రజలు గుర్రు మంటున్నారు. డైరక్ట్‌గా అమ్మేవాళ్లను వదిలేసి ఇళ్లపై దాడి చేయడాన్ని నిరసిస్తున్నారు. అధికారం వుందికదా అని ఇళ్లపై పడడం ఎక్సైజ్ సిబ్బందికి తగదు!

కోటంరెడ్డి శ్రీధర్ ఆల్‌మట్టి రథం

ఆల్‌మట్టి ప్రాజెక్టు వల్ల జిల్లా రైతులకు కలిగే కష్ట నష్టాలను తెలియ జేసేందుకు పిసిసి సభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒక రథం తయారు చేసుకొన్నారు. 24తేది ముత్తుకూరులో రథం బయలుదేరింది ఇది జిల్లాలోని అన్ని మండలాల్లో తిరిగి రైతులను చైతన్య పరచి 31తేది నెల్లూరు చేరుకొంటుంది. ఆ వివరాలను శ్రీధర్‌రెడ్డి 23తేది ప్రెస్ క్లబ్‌లో తెలియజేశారు. ఆల్‌మట్టి డ్యాంను 1680 అడుగుల నుండి 1720అడుగులకు పెంచడం వల్ల రాష్ట్రంలో 38లక్షల ఎకరాల మాగాణి భూములు బీడుభూములై పోతాయని; జిల్లాలో 2.50లక్షల ఎకరాల్లో పంటకు దీనివల్ల నష్టం కలుగుతుందని వివరించారు. పంటలతో పాటు జలవిద్యుత్ తయారీలో కూడా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయని తెలియజేస్తూ, ఆల్‌మట్టిపై తనపోరాటం రాష్ట్రంలోని అన్నిపార్టీల అధిష్టానవర్గాల పైనేనన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు దేవగౌడపై వత్తిడి చేస్తే ఆయన దిగిరాకుండా పోయే ప్రశ్నలేదని శ్రీధర్‌రెడ్డి వాదం.

ఆల్‌మట్టి రథం పోగేమార్గాల్లో 28తేది సోమశిల ప్రాజెక్టు వద్ద ఒక మజిలీగా దిసిసి అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతన పెద్ద బహిరంగ సభ కూడా జరుగుతుంది. 27తేది సైదాపురం, వెంకటగిరి, 28తేది కలువాయి, సోమశిల, 29తేది అనంతసాగరం, ; ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, 30తేది ఉదయగిరి, కావలి, 31తేది బిట్రగుంట, రాజుపాళెం మీదుగా నెల్లూరు టౌన్ చేరుకుంటుంది. 1తేది నెల్లూరు టౌనంతా ప్రచారం చేస్తూ తిరుగుతుంది. శ్రీధర్‌రెడ్డి ప్రయత్నం మంచిదే!

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ కొరవ

చార్జీలు కట్ట వలసి వచ్చేది. నెల్లూరు ఎమ్పీ శ్రీమతి పనబాక లక్ష్మి ఈ విషయమై ఢిల్లీలో రైల్వే మంత్రితో పోరాడి, మినహాయింపు తెచ్చారు. ఇక నుంచి 'ఎస్-6' కోచ్‌లో మద్రాసు వరకు, మద్రాసు నుంచి నెల్లూరు వరకు రిజర్వేషన్ ఛార్జి బెడద వుండదు.

అప్పుల బాధతో సామూహిక ఆత్మహత్య

సవాలు పేట చాకలివీధిలో 24తేది రాత్రి నలుగురు సభ్యులున్న ముస్లిం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. విషాదకరంగా, హృదయం మెలి రీతిలో జరిగింది దుర్ఘటన.

బ్రాహ్మణపల్లెకు చెందిన చిన్న మహబూబ్ బాషా (35) అనే ఈ యువకుడు ఒక లారీ నడుపు కొంటూ వుండేవాడట. అనే దురదృష్ట వశాత్తు ఆ వ్యాపారం అతడికి కలిసి రాలేదు. యాక్సిడెంట్లు, రిపేర్లతో లారీ మూల పడింది. దానిపై తెచ్చిన అప్పు మాత్రం వడ్డీతో పెరిగి పోయింది. అప్పుల వాళ్ల వేధింపులు పెరిగి పోయాయట. 24 తేది పగలు ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో... అప్పు క్రింద మెడలోని బంగారు చెయిన్ పెరుక్కొన్నారట. దానితో జీవితంపై విరక్తి కలిగి; పిల్లలు దావుదిని (5), ఆజీది (4)లకు విషం ఎండ్రిన్ త్రాగించి; తాను, తన భార్య ఖాజాబి (30) అదే సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. మరణ సమయంలో కేకలు పెడితే ప్రక్క వారు వింటారని, టేప్ సౌండ్ పెంచి, తలుపులు వేసుకొని చనిపోయారు వారు. ఎండ్రిన్ విషానికి కూతురు తన్నుకొని బాధతం చూడలేకనో ఏమో – ఆ పసికందు గొంతుకు గుడ్డ మెలిపెట్టి, వూపిరాడ కుండా చేసి చంపేశారు. వారి హృదయాలు ఎంతగా గాయపడి వుంటే అంతటి కఠినత్వం కొని తెచ్చుకొని వుంటారో వూహించవచ్చు.

సిగరెట్ బంకులో తనకు వున్న రూ.15ల బాకీతో సహా, కట్టవలసిన అప్పులన్నీ డైరీలో వ్రాసి, వాటిని తీర్చ వలసిందిగా తన అన్నను అభ్యర్థిస్తూ ఉత్తరం వ్రాసి పెట్టాడా అభాగ్యుడు. ఎంత సున్నిత మనస్కుడో పాపం!

తమ శవాలను పోస్టుమార్టం చేయించవద్దని ఎస్‌పిని అభ్యర్థిస్తూ మరొక జాబు కూడా వ్రాశాడు కాని, నిబంధన భయంతో, పోలీసు ఆ కోరిక మన్నించ లేదు.

డాక్టర్ మస్లుద్దీన్ మరణం

నెల్లూరులో పేరున్న యునాని వైద్యుడు మస్లుద్దీన్ 17 తేది మరణించారు. చాలా పాత డాక్టరు; పేరున్న వాడు. మజ్లిస్ పార్టీ నాయకుడు శ్రీ అక్రం ఆయన కుమారులలో ఒకరు.

సుబ్బరామరెడ్డి

2వ పేజీ కొరవ

ధారుగా వున్నాయివి హిందీ, ఇంగ్లీషు, సంస్కృత భాషలు కలగలిపి మాట్లాడా రాయన. మాజీ ప్రధాన మంత్రి శ్రీ వాజ్‌పాయ్ కూడా ఒక సందర్భంలో సుబ్బరామ రెడ్డి ప్రసంగం ధాటి చూచి, మెచ్చు కున్నారట.

సుబ్బ రామ రెడ్డి గారిది విలక్షణ వ్యక్తిత్వం. ఆయన ఏది చేసినా విశిష్టంగానే వుంటుంది. పార్లమెంట్‌లో ప్రవేశం చేందుకు తనకు లభించిన అవకాశాన్ని అత్యద్భుతంగా వినియోగించు కొంటున్నా రాయన. తక్కిన ఎమ్పీలు ఆయన్ను చూసి నేర్చుకో వలసింది చాలా వుంది.

షేర్‌మార్కెట్

2వ పేజీ కొరవ

325 మాత్రమే. రిజిష్టర్ కాని కంపెనీల సంఖ్య వేలలో వుంటుంది. ఆ 325లో కూడా ట్రిపుల్ ఎ రేటింగ్ పొంది, వడ్డీకి, అసలుకు పూర్తి నమ్మకం కల్పిస్తున్న కంపెనీలు కేవలం 8 మాత్రమే! డబుల్ ఎ రేటింగ్ కల్గిన కంపెనీలు మరొక 25 వుంటాయి. వీటిలోను డిపాజిట్ చేయడం క్షేమకరమే. ఏ రేటింగూ లేని కంపెనీలు చేసే ప్రకటనలకు, అధికవడ్డీ ఆశకు, బంగారు నాణాల గాలాలకు లొంగితే వడ్డీ సంగతి దేముడెరుగు - అసలుకే మోసం వచ్చే ప్రమాదం వుంది!

అసాధ్యం

1 వ పేజీ కొరవ

వుంటుంది. పది పొలాలకు ఎకరాకు నికరాదాయం రూ.2500లు మించని పరిస్థితి వుందిప్పుడు. అంటే రైతు తన ఆదాయంలో నాలుగవ భాగం కోల్పోవలసి వుందన్న మాట.

సన్నరైతు, పెద్దరైతు అనే తేడా లేకుండా అందరికీ ఇది భరించరాని బరువే. గిట్టుబాటు ధరలు లేక, కూలీల ఖర్చు పెరిగి, పని సమయం తగ్గి వ్యవసాయం మీదనే విరక్తి కల్గిపోయి వున్న రైతును నీటి తీరువా పెంపుతో చావ బాదారు.

విద్యుత్ చార్జీల పెంపు మరొక బరువు. 5 హెచ్‌పి అయితే హార్స్ పవర్‌కు ఏడాదికి రూ.350లు; పది హెచ్‌పి అయితే ఒక్కొక్క హార్స్‌పవర్‌కు ఏడాదికి రూ.450లు కట్టాలి. అంటే ఐదెకరాలుండే రైతు రెండు ఐదు హెచ్‌పి మోటార్లు పెట్టుకొంటే ఏడాదికి రూ.3500లు కరెంట్ బిల్లు చెల్లించాలి నీటి తీరువా రూ.300లు అవుతుంది. ఇవి రెండూ చెల్లిస్తే రైతుకు తిండి గింజలు కూడా మిగలవు.

జీతాలపై ఆధారపడి బ్రతికే వారి పరిస్థితి ఇంకా దయనీయంగా వుండబోతుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబీకుడికి దేవగౌడ పెట్రోలు, చంద్రబాబు పన్నుల ఫలితంగా – నెలకు అదనంగా కనీసం వెయ్యి రూపాయల వ్యయమా తుందని అంచనా. రోజుకు లీటరు స్కూటర్ పెట్రోలు అంటే – నెలకి రూ.250లు అదనం; 500 యూనిట్లు కరెంట్ కాల్చితే నెలకు రూ.350లు అదనం; ఒక గ్యాస్ సిలిండర్ మీద నెలకు రూ.40లు అదనం; ఆర్‌టిసి చార్జీల వల్ల ఒక వంద రూపాయలు; పెరిగిన బియ్యం, పప్పు, ఉప్పు, కూర, నార ధరలు కల్పుకొంటే నికరంగా నెలకి వెయ్యి రూపాయల భారం పెరుగుతుంది. నెలకు ఐదారువేల జీతం వచ్చే వారికి ఇది భరించడం అసాధ్యం. ఇక సాధారణ ఉద్యోగుల పరిస్థితి, అంగర్లలో వెయ్యి రెండు వేల జీతాల మీద బ్రతికే కుటుంబాలు ఎన్ని పోరాయో వూహించు కొంటేనే భయం కల్గుతున్నది.

మద్య నిషేధం తొలగిస్తే మహిళలలో వ్యతిరేకత వస్తుందనే భయంతో ఇంత దుర్మార్గమైన పన్నుల భారం మోపారు ముఖ్యమంత్రి. మద్య నిషేధం ఎత్తివేస్తే అధమ పక్షం 1500 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం వుంది. దానితో పాటు విద్యుత్ చార్జీల స్వల్ప సవరణతో అదనపు పన్నుల భారం లేకుండా ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడి వుండవచ్చు.

మద్య నిషేధం వల్ల అందరు ప్రజలకు కల్గే మేలు ఏది లేదు. త్రాగుడుకు బానిసలైన కుటుంబాల సంఖ్య పదిహేను నుంచి ఇరవై శాతం మించదు. ఇరవై శాతం ప్రజలకోసం తతిమా 80 శాతం ప్రజలను చావు దెబ్బ కొట్టారు ముఖ్యమంత్రి. మరి విచిత్రమైన విషయ మేమిటంటే – మద్య నిషేధం తొలగింపు విషయంలో మహిళల ఆందోళన కంటే – ఈనాడు అధినేత రామోజీ రావు భయమే – చంద్ర బాబు చేతులు కట్టి పడేయడం! మద్య నిషేధం తన వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయమని; దాన్ని ఎత్తివేస్తే తాను ప్రభుత్వాన్ని సమర్థించడం మానేసి, విమర్శలతో ఉతికి ఆరేయ వలసి వస్తుందని రామోజీ రావు స్పష్టం చేశారు. ఆయన్ను కష్టపెడితే ఈనాడు దిన పత్రిక, ఈటీవీల ద్వారా తనను గబ్బు పట్టించేస్తారని పాపం బాబు, ఆఖరి నిముషంలో ఆ ప్రతిపాదన విరమించారు చంద్ర బాబు. ఒక ఒక్క పత్రికాధిపతి వ్యక్తిగత ప్రతిష్టకు రాష్ట్ర ప్రజల కుటుంబ ఆర్థిక పరిస్థితి పణంగా పెట్టారు.

ఆర్.ఓ.సి.నెం. 9637/94/E-1

పురపాలక సంఘ కార్యాలయము
నెల్లూరు, తేది: 10.7.96

ప్రకటన

నెల్లూరు పురపాలక సంఘము నందలి ప్రజా పనులు, సంక్షేమ కార్యక్రమముల క్రింద వివిధ రకములైన కాంట్రాక్టు పనులు నిర్వహించుటకు గాను, క్రొత్తగా కాంట్రాక్టర్లుగా పేర్లు నమోదు చేసుకొనుటకు అనుభవము కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడును. దరఖాస్తు తేది 30.9.1996 లోపున పురపాలక సంఘ కమీషనరు, నెల్లూరు వారికి నిర్ణీత రుసుముతో చెల్లించి దరఖాస్తులు దాఖలు చేసుకొనవలెను. ప్రతి దరఖాస్తుదారుడు సాల్వెన్సీ సర్టిఫికేటు, ఇన్‌కంబరన్సు సర్టిఫికేటు, ఇన్‌కం టాక్సు సర్టిఫికేటు, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేటు విధిగా జతపరచ వలయును. అట్లు నిర్ణీత సమయంలో రుసుము చెల్లించని మరియు పై తెలిపిన సర్టిఫికేట్లు దాఖలు చేయని అభ్యర్థుల దరఖాస్తులు ఏ కారణము లేకనే నిరాకరించబడును.

క్రొత్తగా కాంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ కోరు అభ్యర్థులు కావలసిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో మునిసిపల్ ఇంజనీరు వారి కార్యాలయములో తెలుసుకొన వచ్చును.

కె. ఆంజనేయులు
కమీషనరు, నెల్లూరు పురపాలక సంఘము

పరిశుభ్రత రుచులలో
తయారు చేయబడుచున్న
విజయ తీపి వక్కపొడి
స్పెషల్ వక్కపొడి
రుచి చూడండి! మళ్లీ మళ్లీ
అదే కావాలంటారు.
విజయ వక్కపొడి
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 23372



Colour, Black & White TVs, Portable TV sets with Special Discount
Authorised Sales & Service Dealer
BABU ELECTRONICS
Trunk Road, Nellore 524 001, Ph...

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

అధికారుల గృహ నిర్మాణం కాంట్రాక్ట్ పద్ధతి అధికారులు అవ్వతం వెనుక కథ ఆర్థం కావటం లేదన్నారు. ఈ కాంట్రాక్టర్ వ్యవహారంపై విజిలెన్స్ దర్యాప్తు జరిపించి, కోర్టు భవనాల వత్తర నిర్మాణానికి చర్యలు గైకొనాలని శేషారెడ్డి కోరుతున్నారు.

వర్ధమాన సమాజానికి నూతన కార్యవర్గం

వర్ధమాన సమాజానికి నూతన కార్యవర్గం తెదివెర్పతింది. వర్గీ అధ్యక్ష స్థానాన్ని న్యాయవాది పి.వి.రమణారెడ్డి అలంకరించారు. ఉపాధ్యక్షులుగా ఎం.ధర్మారెడ్డి, ఎ.రాజసింహా, కె.ఎమ్.సుబ్బ, పి.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ప్రముఖ రంగస్థల నటుడు పొన్నాల రామసుబ్బారెడ్డి, సహకార్యదర్శిగా పి.తత్వరరావు ఎన్నికైనారు. వర్ధమాన సమాజం తరపున లాంఛాల బ్రస్ట్ కమిటీకి అగస్త్యరెడ్డి వెంకటరెడ్డిని నామినేట్ చేసారు. వర్ధమాన సమాజం కార్యవర్గంలో ఎన్నికైన సభ్యుల్లో కె.వెంకటస్వామి, ఎ.వేణుగోపాల్, ఎం.వేణుగోపాలయ్య, ఎం.ప్రభాకరరెడ్డి, వి.కృష్ణారెడ్డి, షేక్.ఇస్మాయిల్, డాక్టర్ వాగరత్నం, డాక్టర్ సివి రామచంద్రరావు, జి.ఆంజనేయులురెడ్డిలు వున్నారు.

ఎన్జీవో సంఘ నాయకుడు కె.మల్లారెడ్డికి సన్మానం

సహకార శాఖలో డిప్యూటి రిజిస్ట్రార్‌గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన కె.మల్లారెడ్డిని లాంఛాలలో 19తెది ఘనంగాసన్మానించారు. నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన ఈ సభకు మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. పండితుల వేదమంత్రాల నడుమ మునిసిపల్ చైర్మన్ ఆనం వివేకానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సివి శేషారెడ్డి, కె.విష్ణువర్ధన్‌రెడ్డి తమచేతుల మీదుగా దుశ్శాలువాలు కప్పారు. ఎపి ఎన్జీవోల అసోసియేషన్ అధ్యక్షుడు బి.పాండురెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.సుధాకర్ ప్రసాద్, మల్లారెడ్డి గుణగణాలు ప్రస్తుతించారు. జిల్లా సహకార శాఖాధికారి రవిప్రకాష్, ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.నారాయణరావు తదితరులు పలలో మాట్లాడారు. నిజాయితీ పరుడైన అధికారిగా పేరుగాంచిన మల్లారెడ్డి, ఎన్జీవోల సంఘం వాయకునిగా బాగా రాణించారు.

గ్రంథావిష్కరణ

21తెది జరిగిన నెల్లూరు జిల్లా ఎస్‌సెటి గవర్నమెంటు రిక్రైర్డ్ ఫుడ్‌గుల సంఘ సమావేశంలో రిక్రైర్డ్ డిప్యూటి తహసీల్దార్ ఆర్.వెంచలరావు రచించిన 'మంగళగిరి' దివి వచనాలు గ్రంధాన్ని రిక్రైర్డ్ జిల్లా జడ్జి కె.పి.నారాయణరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రచన ఆధ్యాత్మికంగా రసాత్మకమై పాగించని ప్రశంసించారు. గ్రంధాన్ని రిక్రైర్డ్ డిప్యూటి కలక్టర్ కె.విశ్వజ్ఞాచార్యులు తన తల్లి దండ్రుల సంస్మరణార్థం ప్రచురించారు. రచయితను మాజీ డిప్యూటి కె.కృష్ణారావు దుశ్శాలువా కప్పు సత్కరించారు. సంఘం కార్యదర్శి వి.వెంకట సుబ్బయ్య తొలుత స్వాగతం చెప్పి చివరన వందనాలు చెల్లించారు.

రామకృష్ణ సేవాసమితికి నూతన అధ్యక్షుడు

జూలై 20తెది జరిగిన శ్రీరామకృష్ణ సేవాసమితి కార్యవర్గ సమావేశంలో సంస్థ నూతన అధ్యక్షునిగా పినాకిని బేవరేజెస్ ఎం.డి. బోడా చిదంబరంను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కాసుభేలవారి అగ్రహారంలో ప్రస్తుతం వున్న బాలాజీ లైబ్రరీ, శ్రీరామకృష్ణ ప్రార్థనా మందిరం రెండంతస్తుల భవనాన్ని త్వరలో వినియోగానికి తెస్తానని నూతన అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు సమితి కార్యదర్శి ఎస్.వి.నరసింహారావు తెలియజేస్తున్నారు.

మాటలతో ఆట - 14



అర్థం:

1. దశరథుని ముద్దుల భార్య (2)
2. పంప - విశ్రుతి (2)
3. దీని చిగురు కొయిలకు గుబులు (2)
4. పిల్లవిచ్చిన వాడు (2)
5. శబ్దం (2)
6. విధము (2)
7. మబ్బు (2)
8. చెయ్యి (2)
9. శకటం (2)
10. కృష్ణుడి ప్రియురాలు (2)
11. అప్పు (2)
12. ప్రతివాది కాదు (2)
13. పెదవి (2)
14. సౌందర్యం (2)
15. స్వకీయం - తనది అనిచెప్పడం(2)
16. దారి (2)
17. పద్మాసనంతో కూర్చొనేది (2)
18. గీత లేక చార (2)
19. దెయ్యం (2)
20. పార్వతిపతి (2)
21. మనస్సు (2)
22. వెండిపాగు (2)
23. మార్గం (2)
25. ఇంటుక (2)
26. ఓర్పు (2)
27. మాట (2)
28. దొంగ (2)
29. బాగా నలిగి పోవడం (2)
30. స్తుతి (2)
31. ఆరటుక్క (2)
32. వెంట్రుకల ముడి(2)
33. దినిపై వంట చేస్తాం (2)
34. దారం (2)
35. కొమ్మకు మొలిచేది (2)
37. నాగలి (2)
38. సమానం (2)
39. తెల్లని వస్త్రం (2)
40. బిర్ర (2)
41. దెయ్యం (2)
42. తామర పువ్వు (2)
43. ఐరవ (2)
44. తరవ ప్రిక్వెన్సీ (2)
45. రిశ - విశ్రుతి (2)
46. వ్యర్థం (2)
47. సొంటేరి (3)

నిలువు:

1. కవిత (2)
2. సౌందర్యం (2)
3. తెలుగు వెల (2)
4. నశించు (2)
5. మోహం (2)
6. పార్వతి (2)
7. తెలివి (2)
8. నెమలి (2)
9. క్షౌరి (2)
10. అశ్వత్థ వృక్షం (2)
11. చిత్రకూరుడు; ఫిలింజర్నలిస్టు (2)
12. రంతం (2)
13. భాగం (2)
14. పశువుల ముఖం (2)
15. స్వకీయం - తనది అనిచెప్పడం(2)
16. కర్టవ్ (2)
17. వార (2)
18. పాట (2)
19. అధికం (2)
20. విష్ణువు (2)
21. సత్వర (2)
22. భర్తృహరి (2)
23. కవ్వించారు (2)
24. నిమెంటు అలికిన నేల (2)
25. తారు (2)
26. గాయము (2)
27. అహంకార కియ్యారం (2)
28. విపత్తు (2)
29. మాట (2)
30. వాని (2)
31. చారుడు (2)
32. స్త్రీ (2)
33. క్షేత్రం (2)
34. అతిపిల్ల (2)
35. దర్భ (2)
36. సుగ్రీవుడి అన్న(2)
37. చావరం (2)
38. ఇల్లు (2)
39. మాది (2)
40. అందగాడు (3)
41. అనురాగం (2)
42. వేర్పు; పారం (2)
43. ఉరము; ధాతి (2)
44. చెమ్మ (2)

మాటలతో ఆట - 12 సమాధానాలు

అర్థం: 1.అంగన 4.మర 6.వాణి 7.పాపి 9.శకటి 11.పంచి 13.విలక 14.గీము 15.దుగ్గు 17.కులు 18. పురము 19.తంతు 21.ప్రాలు 22.కిల్ల 23.బుప 25.లవణం 28.తుని 30.క్షితి 32.ఆది 33.ఉపత 35.మియా 37.రుగా 38.మునగ 40.రగ్గు 41.త్రయము 44.మీన 46.దుయుకు 49.కలు 50.వంచన 52.పుచ్చిన 54. నవన 56.తీపు 57.అత 59.టవ 60.దుబ్బు 61.వారం 62.పిత పంచ నిలువు: 2.గతము 3.నలి 5.రవి 6. వాచి 7.పాలకులు 8.పికిలు 10.నదుర 12.పంచతం 14.గీత 15.గుములు 18.పుల్ల 20.తుల 21.ప్రాణం 22.కవి 24.పక్షి 26.పరం 27.గితగారు 28.తురము 29.పెరు 31.తిమి 32.అతు 33.ఉగ 34.తరక 36.యాత్ర 39.నల్ల 42.యుయ 43.ముయుపు 44.మీలు 45.పంచ 47.ఠువ్వాలి 48.వవరు 49.కవ 50.వంపు 51.నలత 53.నవమి 55.తబ్బు 56.తీరం 58.తపం

కవిత్వ పరిభాషకే అందని హృదయ గత కవిత్వం!

విక్రమసింహపురానికి అటు సాహిత్యరంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలోనూ పెద్ద దిక్కు డాక్టర్ కైజవార గోపాలరెడ్డిగారు. రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాల నధిరోహించినా, "చేతులకు కల్మషమంటని" స్వచ్ఛతతో 'క్లీన్‌మేన్' గా జీవితం గడిపారాయన. వృత్తి రాజకీయమైనా, ప్రవృత్తి సాహిత్యం. సాహిత్య హృదయ మున్నవారు సున్నితమనస్కుడవుతారు. స్వందన గుణాన్ని కలిగి వుంటారు.

నిజానికి గోపాలరెడ్డి గారి జీవితం ఒక గంగా ప్రవాహం. జీవిత ప్రవాహంలోని అన్నిమజిలీలూ స్మృతి చిత్రాల్లో, తీయని అనుభూతులై నిత్యం తనను వెన్నాడుతునే వుంటాయంటారాయన.

ఈ జీవిత నేపథ్యంలో కలిగిన హృదయ స్పందనలకు అక్షర రూపం యివ్వగా అవి ఏడు దీర్ఘకావ్యాలయ్యాయి. వాటిని 'అనుశీలించి, పరిశీలించి వ్యాస రచయిత శ్రీ పచ్చిపులుసు వెంకటేశ్వర్లు 'పారిజాత పరిమళాలు' పేరుతో

గ్రంథసమీక్ష
రచయిత
పచ్చిపులుసు వెంకటేశ్వర్లు
సమీక్షకుడు
పాయసం సుబ్రహ్మణ్యం
ప్రతులకు:
కొండా బలరామిరెడ్డి
రామమూర్తినగర్,
నెల్లూరు - 524 003.

ప్రశంసాత్మక వ్యాస సంపుటిని ప్రకటించారు.

'పారిజాత పరిమళాలు' సంపుటిలో కాలవాహిని, పాహత్య సుందరి, ప్రసూన మంజరి, పరిమళ తరంగాలు, సాగర సమీరాలు, మలయ మారుతాలు, సౌరభనీరాజనాలు వంటి డాక్టర్ గోపాలరెడ్డి దీర్ఘ కవితలకు ప్రశంసా వ్యాఖ్యానం చేశారు.

డాక్టర్ గోపాలరెడ్డి రవీంద్రుని ప్రభావానికి లోనైనవారు. బెంగాలీ కవితా నిర్మాణశైలి ఆయన కవితలలో ప్రస్ఫుటిస్తుంది. అంచేత ఆధునిక తెలుగు కవితాశైలికి వారి రచనలు విభిన్నంగా కనిపిస్తాయి. లయ, చమత్కారం, ప్రాస, అనుప్రాస కోసం ఆయన తన భావ ప్రవాహాన్ని ఆపుచేసుకోలేదు. ప్రాకులాడమా లేదు. మాధ్యూ ఆర్నాల్డ్ అన్నట్లు "హృదయస్పందనల భావప్రవాహానికి కట్టు బాట్లు అడ్డుగోడలై భావాన్ని పెడతోవపట్టిస్తే"యంటారు- డాక్టర్ గోపాలరెడ్డి. అంచేత ఆయన కవిత్వం స్వేచ్ఛా విహంగం. ఈ నిబద్ధతవల్ల గోపాలరెడ్డి గారి పద్యాలు ఆయన వలెనే నిరాడంబరంగా వుంటాయి. సామాన్య జనానికి చేరువగా వుంటాయి. ఆయన అభిప్రాయం చూడండి.

"భాషా ప్రవాహానికి డాములు కడ్తారా?
కాలువలు లేని డాములవి;
అందుకే నిషేధాజ్ఞలు ఉల్లంఘించి
ఉదికి పొర్లి జలపాతాలయ్యాయి"-

"అన్ని దిక్కుల కిటికీలు తెరవాలి
క్రొత్త తలుపులగాలులు రావాలి"-

కొరవ 11 పేజీలో

మాటలతో ఆట – 12 విజేతలు

M.B.ప్రసాద్, 10-32(7), P.N.Street, కిణిగుంట - 517520, గనపాటి భోగీశ్వరం, కోట, పాట విజేతలారా, ఉత్తరాప్రైస్, నెల్లూరు-4, I.V.రమణమూర్తి, ఆంధ్రాబ్యాంక్, పాలూరు- 535591. పైనలుగురు అన్నిటికి సరైన సమాధానాలు పంపారు. వాటిలో M.B.ప్రసాద్ విజేత గమనిక: కొందరు పజిల్‌తోపాటు, వేరే కాగితాలు రాసి పంపుతున్నారు. అవి చెల్లవు. పత్రిక కూడా పజిల్‌మాదే రాయాలి.



'సరదా బుల్లోడు' చిత్రంలో వెంకటేష్, నగ్మా

తనకోపమే తనశత్రువు!

రాజేంద్రప్రసాద్ సినిమా రంగంలో ప్రవేశించి ఇప్పటికి ఐదారు పిల్లలు అయ్యింది. తొలుత డబ్బింగ్ ఆర్టిస్టుగా చేరారు. చిన్న చిన్న వేషాలు వేశారు. గుర్తింపు పొందారు. హీరో అయ్యి తర్వాత నిర్మాత అయ్యారు. ఇటీవల ఒక చిత్రానికి సంగీతమూ ఇచ్చారు. కాని

ముక్కోపమే రాజేంద్ర ప్రసాద్‌కి వున్న లోపం!

అప్పుడప్పుడు చిక్కుల్లో, వివాదాల్లో ఇరుక్కుంటూనే ఉన్నారు. ముందు అయన్ని అనుకొని, తర్వాత ఆయన స్థానే మరొకర్ని బుక్ చేయడం చాలాసార్లు జరుగుతుంటాయి. మనీషా ఫిలిమ్స్ మొదలు ఇటీవల సెంబ్రిల్ ఆర్ట్ మూవీస్ చిత్రం వరకు ఇదే జరిగింది. అందుకు అందరూ చెప్పే కారణం ఒక్కటే. ముక్కోపం. అందరితో గొడవ పడడం; అవి రెండూ మానుకొంటే రాజేంద్ర ప్రసాద్ మళ్ళీ అవుతారు. మారకపోతే ఇంతే సంగతులు.

జయమాలిని బాబుకు పుట్టిన రోజు పండుగ

ఇటీవల జయమాలిని తన పుత్రుడు శ్యాంహరి మొదటి పుట్టినరోజు పండుగ జరుపుకుంది. అక్క, జ్యోతిలక్ష్మి చాలా సంవత్సరాల తర్వాత జయమాలినిని కలిసింది సందర్భంలో!

తన అక్కవద్ని బాబును ఆశీర్వదించడమే పెద్ద పోషమని జయమాలిని సంబరపడి పోయింది.

ఆలోచించాలి

అభిమాన సంఘాల వారు తమకు తోచిన సలహాలివో ఇస్తుంటే ఆ ప్రకారంగా ఆరు పాటలు, నాలుగు ఫైట్లు, రెండు రీళ్ళు కథలో ఎక్కడ కొట్టించాలో ముందు తెల్సుకొని, ఆ తర్వాత చిత్రం ప్రారంభించే వారు చివరకు. కాని. "పురానా మొగుడు, చంటి, పెదరాయుడు" చిత్రాల మన విజయాలతో రీమేక్స్ పట్ల మన నిర్మాతలకు ఆసక్తి పెరిగింది. కాని, ఆ ఇతర భాషా చిత్ర నిర్మాతలు కథకు ఎంత ప్రాముఖ్యతనిచ్చి, ఏ పద్ధతిలో సినిమా తీస్తున్నారన్న విషయం వేర్కొండానే ఆసక్తి వీరిలో కల్గడం లేదు. మంచి రీమేక్స్ కోసం చూడడం కన్నా అలాంటి మంచి కథల సృష్టి పట్ల దృష్టి నిలిపే సమయం ఆసన్నమైందని నిర్మాతలు ఇకనైనా గుర్తించాలి. చిన్న సినిమా, పెద్దసినిమా అనే తేడా లేకుండా కథ బలం గల చిత్రాలనే ప్రేక్షకులు ఆదరిస్తారని ఇటీవల విడుదలైన కొన్ని ఫామిలీ డ్రామా చిత్రాలు నిరూపించాయి. ఇది చాలా మంచి ట్రెండ్.

రాజేంద్ర ప్రసాద "ఫామిలీ"

విజయ భాపినీడు ఈ మారు జాగ్రత్తగా అడుగువేస్తున్నారు. తమిళంలో విజయ వంతమైన "కాలం మారిపోచ్చి" కథను ఆధారంగా "ఫామిలీ" నిర్మిస్తున్నారు. ఇందులో రాజేంద్ర ప్రసాద్, తనికెళ్ళ భరణి, ఆలీ, ఎ.వి.ఎస్., వల్లభనేని జనార్దన్, మల్లికార్జునరావు, వినోద్, రాజా రవీంద్ర, ఝాన్సీ, కిన్నెర, కోవై సరళ, సంగీత, సీత, నీరజ, క్యారెక్టర్ పాత్రధారులు. మాటలు : జి.సత్యమూర్తి, పాటలు : భువనచంద్ర.

"అరుంధతి"

డైరెక్టర్ క్రాంతికుమార్ కూడా ఒక తమిళ కథను "అరుంధతి"గా తెరకెక్కిస్తున్నారు. వినోద్‌కుమార్

కొరవ 11 పేజీలో

వాణిశ్రీ కిడైరక్టర్ కావాలనివుందట!

"తెలుగు సినిమా రంగంలో గోల్డన్ డేస్ అని పేర్కొనదగ్గ కాలంలో నటించాను. ఈ తరం వారితోనూ నటిస్తున్నాను. ఇప్పుడు హంగామా బాగా కనిపిస్తోంది. దర్శకుడికి నటీనటులకు మధ్య సరైన అవగాహన లేకపోతే ఎన్నో అవకతవకలు జరిగే ప్రమాదముంది. అనాదిలా ప్రభావితంగా చిత్రాలు రూపొందించాలంటే ఎంతో తపన, కృషి అవసరం. ఈ దృష్టితో వేదాంతత్వం ప్రధానాంశంగా ఒక చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో తీయాలని ఉంది. పిల్లలు ప్రధాన పాత్రల్లో కనిపిస్తారు. వారి కీలక పాత్ర. కంప్యూటర్ గ్రాఫిక్స్ అవసరమైన చోట్ల ఉపయోగిస్తాము. స్క్రిప్ట్ సిద్ధం అవుతోంది." అన్నారు వాణిశ్రీ.

"ప్రేమ కానుక "గా" చాహత్"

మన దర్శక నిర్మాతమిదకుర్రోని, ఎక్కడా రాజీపడకుండా చిత్రం తీశామంటూ సినీవార పత్రికల్లో కవర్ చేయించిన చిత్రాలు టపమని పేలిపోతున్నాయి. ఇతర భాషా చిత్రాలు రన్ చేస్తే, బాక్సాఫీస్ హిట్స్ అవుతున్నాయి. అంచేత లోపాలెక్కడ వున్నాయో మన వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఎంతో తపన, సమస్టి కృషితో ఇతర భాషా చిత్రాలు తయారవుతున్నాయన్నది నిజం. రమ్యకృష్ణ, పారుభాభాన్, పూజాభట్ నటించిన "చాహత్" హిందీ చిత్రంలో ఉన్నా చెల్లెల్ల వాత్సల్యం, తండ్రి కొడుకుల అనుబంధం, తాను అనుకున్నది సాధించి తీరాలనుకునే ప్రేమికురాలు, ఇలాంటి విభిన్నమైన ఇతివృత్తాన్ని తీశారు గనుకనే ఈ చిత్రం తెలుగులోనూ దిగ్విజయ కాతుందని అందరూ విశ్వసిస్తున్నారు. పాటలు, పాటలు: వెన్నెలకంటి,దర్శకత్వం : మహేష్‌భట్.

హీరో శరత్‌కుమార్ నిర్మించే ఆసుపత్రి

"తొలుత 100 బెడ్స్ వుంటాయి. తరువాత 200కు పెంచుతాము. అంబులెన్స్‌తో పాటు ఎమర్జెన్సీ కేసుల కోసం ఒక హెలికాప్టర్ నడుపాయం కూడా ఉంటుంది. కొన్ని ప్రధాన కేసులలో రోగి ఆర్థిక పరిస్థితిని బట్టి సేవలు ఉచితంగా అందజేయడమూ జరుగుతుంది." అన్నారు తమిళ హీరో శరత్‌కుమార్. ఆయన దాదాపు ఐదారై కోట్ల వ్యయంతో కోయంబత్తూరులో "అయ్యనార్ కోవిల్"ను సుమారు 18ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునికంగా నిర్మిస్తున్నారు.

ఫస్ట్‌కాపీ చూడనిదే కొనడంలేదు!

నటినటుల కాంబినేషన్స్ మోజులో పది ఇరవైరకు బయ్యర్లు చిత్రం ప్రారంభించిన నాటి డబ్బు కుమ్మరించే వారు, లాభాలు వస్తే అరాయించుకునే వారు లేకుండే, ఆస్తిపాస్తులు అమ్ముకునేటంత నష్టాలు అనుభవించేవారు. ఇది

ఆత్మహత్యాసదృశ పోకడని ఇంత కాలానికి కూడాబయ్యర్లు గుర్తించ లేకపోవడం దురదృష్టకరం. గుడ్డిపోటిలో పడకుండా ఫస్ట్‌కాపీ చూసి మనకు

ఇన్నాళ్లకు జాగ్రత్త పడ్తున్నారు బయ్యర్లు

ముందుపాపం. బయ్యర్లు ఇలా జాగ్రత్త పడితేకాని, నవ్యమైన పంథాలో చిత్రాలు నిర్మాణం కొనుగోలుదారుల మీద కూడా ఉంది.

A lion in the Cement World



Priya Star

PORTLAND POZZULONA CEMENT

A Product of Priyadarshini Cement Limited

రాయి - తురాయి

* ఆత్రేయ కవితా పంక్తుల్లో ఎంతటి భావ గాంభీర్యత?

డాక్టర్ సీతా రామారావు. బుచ్చిరెడ్డి పాళెం - అంటే ఎరిగిన వాళ్లు కొందరే ఉంటారు. 'వేట' రచయిత డాక్టర్ సీతారామారావు అంటే జమీన్‌రైతు పాఠకులందరూ వెంటనే గుర్తుకు తెచ్చుకోగలరు.

ఆయన మృగయా వినోది; ఒక విదేశీ మిత్రుడితో కలసి ఆయన వేటకు వెళ్లడం - ఆవేటలో ఆయన అనుభవాలు, అనుభూతులు, ఎదుర్కొన్న ప్రమాదాలు, చూపిన సాహసాలు, ఉపాయంతో అపాయాలు తప్పించుకొన్న వైనాలు - అన్నీ జమీన్‌రైతులో సీరియల్‌గా వచ్చిన సంగతి చదువరులకు ఎరుకే. వీరం.

అగ్నిమిత్ర

అద్భుతం, హాస్యం, భయం ఈనాలుగు రసాలు అందులో దర్శన మిస్తాయి.

డాక్టర్ సీతారామారావు ఒక సారి మద్రాసు వెళ్లి సినీకవి ఆత్రేయను కలిశారు. వాళ్లిద్దరి నడుమ గాఢమైన మైత్రీ బంధం ఉన్నట్టుంది. ఆత్రేయ, సీతారామారావు గారికి ఒక సీమ కుక్కను బహూకరిస్తూ, అప్పటికప్పుడు రెండు పద్యాలు గిలికి, కుక్కతో పాటు ఆపద్యాలను కూడా ఆయన చేతిలో పెట్టారు. సీతారామారావుగారు కుక్కను తాముంచుకొని, పద్యాలు జమీన్‌రైతు చేతిలో ఉంచారు. ఇతి వృత్తం - కుక్క; కుక్కకు - మనిషికి మధ్య బతుకులో, బతుకు తున్న తీరులో - మానసిక ప్రవృత్తిలో ఉండే పోలిక - కాదు - చీలిక అంటే భేదాన్ని ఎత్తిచూపి, ఎత్తిపొడవడం. ఇవిగో ఆపద్యాలు-

"కనకపు సింహాసనమున
శునకము కూర్చుండబెట్టి
శుభలగ్నమునన్-
ఒనరగ పట్టము గట్టిన
వెనుకటి విశ్వాస గుణము విడువదు
సుమతీ"!

"పెట్టినన్ని వాళ్లు ప్రేమవోలకబోసి.
ఒక్కపూట పెట్టకున్న చాలు;
తిట్టిపోయు వరుల తెలివి నీకబ్బునా?
ఎంత పెట్టి ఫలితమేమి కుక్క?!

ఆత్రేయ కవన పటిమ అంతా ఇంతా అని చెప్పరానిది. పాడిపాడి మాటలకు తడిని అద్ది, చదువరుల హృదయాలను ఆర్ద్రతా ప్లావితం చేయ్యడంలో అందెవేసిన చేయి ఆత్రేయగారిది; పాట రాసినా, పద్యం రాసినా మాటలు రాసినా ఆయన తీరే వేరు; ఆయన నడిచే దారే వేరు; నలిగిన బాటలో నడక నల్లేరు పై నడక; ఆత్రేయకు దాని పొడే గిట్టదు. అందువల్లనే ఆత్రేయలాగా పాటలు, మాటలు,పద్యాలూ రాసే వాళ్లు అప్పుడూ లేరు; ఇప్పుడూ కనరారు; ముందు సంగతి చెప్పలేం.

ఈ సంఘటన జరిగి ఇప్పటికి పాతికి సంవత్సరాలు పైబడి పొయ్యాయి.

చిత్తవృత్తుల చిత్రీకరణ కాబట్టి పై పద్యాలు నిత్య నవ్యతా గుణశోభితాలు

సుమతి శతకకారుడు బద్దెన కుక్కను వీక్షించిన విధం వేరు; ఆత్రేయ చూచిన చూపు వేరు. చూపును బట్టి రూపు.

మనం కుక్కకు పెట్టేది పిడికెడు మెతుకులు; ఆ గుప్పెడన్నంతో దాని కడుపు నిండునో నిండదో మనకు తెలియదు. కాని దాని గుండె నిండా విశ్వాసమే;

మరి మనిషి? పెడితే పెళ్లి; పెట్టకపోతే తద్దినం. ఒక వ్యక్తి మనకు ఎన్నోమేళ్లు చేసి ఉంటాడు; ఎన్నో పనులు చక్కబెట్టి ఉంటాడు. ఒక్క పని తన వల్లకాదని చెప్పాడనుకోండి; గతంలో చేసిన మంచి అంతా మట్టిపాలే;

మనిషి తాను మరొకరికి చేసిన మేలును బాగా గుర్తుంచు కొంటాడు. తనకు మరొకరి వల్ల జరిగిన కీడును ఇంకా బాగా గుండెల్లో దాచుకొంటాడు.

చిత్రమేమిటంటే - ఇతరులు తనకు చేసినమేలును ఇట్టే మరచి పోవడం; తాను మరొకరికి చేసిన హానినీ కూడా తటాలున మతిమరపు పొరల్లోకి గెంటెయ్యడం.

అందుకనే ఆత్మీకులు అంటారు. "నీవు ఇతరులకు చేసిన మేలును, ఇతరులు నీకు చేసిన అపచారాన్ని - రెంటినీ మర్చిపో. నీవు సుఖంగా బ్రతుకగలవు; ఇతరులూ హాయిగా జీవించగలరు. అంటే స్వాతిశయాన్ని, స్వార్థాన్ని కాస్త వదిలించుకోమని భంగ్యంతరంగా చెబుతున్నారు. అయినా వాళ్లమాటలు వినే దెవరు?

నెల్లూరు 1వ అదనపు మున్సిఫ్ వారి కోర్టులో

E.P.311/92
O.S.442/91

కెనరా బ్యాంక్, నెల్లూరు...వాది
(Vs) 1.B.రాఘవయ్య వగైరా... ప్రతివాదులు

నోటీసు

To 1.శ్రీ బొల్లు రాఘవయ్య S/o.సంజీవయ్య, విలుకానిపల్లి గ్రామం, తోటపల్లిగూడూరు మండలం, నెల్లూరు జిల్లా అనువాదికి...

పై నెంబరు దావాలో వాది మీపై మరియు G.వెంకయ్యనాయుడు S/o.రమణనాయుడుపై దావావేసి డిక్రి పొందియున్నారు. పై నెంబరు E.P.లో మీకు నోటీసు నిమిత్తము తేది 2-9-96కి వాయిదా వేసియున్నది. కావున మీకు గల ఆక్షేపణలను వాయిదా రోజు ఉదయం గం.10-30లకు పైకోర్టు వారి ఎదుట మీరుగాని, మీ తరపున అడ్వొకేటు ద్వారాగాని హాజరయి తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడును.

పి.శేషాచలం
బి.హెచ్.ఆర్.అడ్వకేటు, నెల్లూరు.

జనవాణి

3 పేజీ కొరవ

అవార్డును వ్యతిరేకించడమే. ఈ చర్యవల్ల ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన నీటి హక్కుకు భంగం కలగడం జరుగుతుంది. పొరుగు రాష్ట్రాల మధ్య ఉండవలసిన సౌహార్ద్రతకు ప్రమాదం ఏర్పడుతుంది. బచావత్ అవార్డు ప్రకారం కృష్ణానది వరద నీటి మీద సంపూర్ణ హక్కు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ఉంది. ఈ నిర్దేశాలకు వ్యతిరేకంగా ఆలమట్టి డామ్ ఎత్తును 1720 అడుగులకు పెంచితే నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు లభించే వరదనీరు, మద్రాసుకు సరఫరా చేయాల్సిన 15టి.ఎం.సిల నీటికి భంగం కలుగుతుంది. ప్రధాని ఈ విషయంలో జోక్యం చేసుకొని ఈ వివాదాన్ని న్యాయమైన ధోరణిలో పరిష్కరించాలి.

నెల్లూరుతెలుగు గంగ రైతు సంఘం

నిర్మాణాత్మక పనులు చేయండి!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమదాన కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి, దాన్ని బృహత్తర కార్యక్రమంగా తనకు తానుగా చెప్పుకొంటున్నారు. కాని మామూలుగా ఒక కాంట్రాక్టరుకు పని అప్పగిస్తేనే సగం మొత్తం కూడా ఖర్చు పెట్టడం లేదని ప్రభుత్వం భావన. బాధ్యతలేని గ్రామ కమిటీలు ఈ పనులను సంపూర్తిగా ఏవిధంగా చేస్తాయని ప్రభుత్వం భావిస్తుంది? శ్రమదానం వల్ల ప్రభుత్వం ఎంతో ఆదా చేస్తున్నదని ప్రకటిస్తున్నారు. కాని శ్రమదానం చేసేందుకు మంత్రులను, ప్రభుత్వ యంత్రాగాన్ని కదల్చేందుకు ఎంత ఖర్చవుతుంది? శ్రమదానం పేరు చెప్పి అధికారులు కార్యాలయాల్లో లేకపోవడం వల్ల ఎన్ని పనులు నిలచి పోతున్నాయో, ఎందరు ఇబ్బంది పడుతున్నారో గమనించడం లేదు. పలు శ్రమదాన కార్యక్రమాలు పత్రికల్లో ఫోటోలు వచ్చాక నిలచి పోయాయి. ఇదంతా ప్రజాధన దుర్వినియోగం కాదా?

బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశంలో కొనసాగుతున్న రోజుల్లో కరువు వచ్చింది. ప్రజల పోషణకు పని కల్పించాలన్న ఆలోచనతో ఎలిజిబెత్ రాణి 'బకింగ్‌హోమ్" కాలువ త్రవ్వించారు. శ్రమదానంతో జరిగిన మంచి కార్యక్రమమది. 52సంవత్సరాల క్రితం కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టులు శ్రమదానం ద్వారా 5లక్షల 50వేల ఎకరాలకు నీరందించేలా కాలువ త్రవ్వుకొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న శ్రమదాన కార్యక్రమాలను దీర్ఘకాలిక ప్రమాణాలు దృష్టిలో వుంచుకొని పంట కాలువల వంటి పనులు చేయమని మనవి.

ములుమూడి పి.జానకిరామయ్య

పేరు మార్చే కార్యక్రమ మెందుకు?

రాష్ట్ర ప్రభుత్వాలు పాత ఊర్ల పేర్లను మార్చేపనిలో నిమగ్నమై వున్నాయి. ప్రాంతీయవాదం, దేశీయవాదం, జాతీయవాదం ముసుగులో పేర్లు మారిపోతున్నాయి. బొంబాయి కున్న పాత పేరును ముంబాయిగా మార్చారు. కరుణానిధి మద్రాసును 'చెన్నయ్'గా మార్చాలని తాపత్రయ పడుతున్నారు. ఔరంగాబాద్‌ను శరావతి. ఢిల్లీని హస్తినాపురి, హైదరాబాదును భాగ్యనగర్, మహబూబ్‌నగర్‌ను పాలమూరు గామార్చాలని కొందరు కలలు కంటున్నారు. పూర్వనామాలు మార్చడం ఎందుకు?

నెల్లూరు శాస్త్రి రామచంద్ర

రంగనాయకులపేట రహదారి

రంగనాయకుల పేటను పట్టించుకొనే నాయకులే కరువయ్యారు. ఏసి సెంటర్ నుండి రంగనాయకుల పేట వైపు వెళ్లే రహదారి అధ్వాన్నంగా వుంది. గుంటలు పడి, వాటిని ఎర్రమట్టితో కప్పడం వల్ల లేచే ధూళి ఆ మార్గంలో వెళ్లే వారిని ఇబ్బంది పెడుతున్నది. రాఘవ కళ్యాణ మండపం సమీపంలో కొళాయి పైపులు పగిలి పోయి నీళ్లు వెల్లువలా పారుతున్నాయి. రంగనాయకుల స్వామి కొలువైవున్నా ఈపేట అభివృద్ధి గూర్చి ఆనుకొనే వారు లేరు.

నెల్లూరు ఎ.బాలాజి

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

పల్లెటూళ్లు

కావలి

కాంగ్రెసులో ఫాక్షన్సుంత మాత్రాన విద్యార్థుల మీద అయ్యవార్లకు చల పాదితనం ఉంటే ఎట్లా? - కింగ్

చెన్నారాయనిపాళెం

పార్టీ ద్వేషాలతో ఎరువు బండ్లను పోసేయకుండ జేసుకొంటున్నారు ఒకరొకరు అబ్బే! కరువు రోజుల్లో గూడానా ఈ పనిఆ అసలు పార్టీ ద్వేషాలు పెట్టుకొన్న వారికి ఈమాట చెవికెక్కుతుందా?

-మంచేరు

లేగుంటపాడు

మీరు జాస్తి చెక్కెర, కిరసనాయలు లప్టాయిస్తారటనే, ఊరంతా ఏమిగావాలండీ కరణంగారు?

-రామయ్య

వాకాడు

పంచాయతీ బోర్డు ఊరి మైలకాస్త తుడిపించగూడదా?

-పొరుడు

వెండ్లూరుపాడు

సూళ్ళూరుపేట తాలూకా వెండ్లూరుపాడులో 40సం.లనుండి యింతవరకు కొందరు రైతులకు పట్టాలివ్వలేదు. అందువల్ల శిస్తులు జాస్తి వసూలు చెయ్యటమే కాకుండా కట్టనివారి శిస్తుకు కట్టినవారి పశువులు జప్తి చేయడం వగైరా అక్రమాలు జరుగుచున్నవి. కావున యికనైనా వెంటనే పట్టాలు యేర్పరచమని ప్రార్థన

-పర్వతరెడ్డి వెంకటరమణారెడ్డి

నక్సల్స్

1వ పేజీ కొరవ

ఎక్కడ వున్నా అణచి వేయవలసిందేనని; ఉగ్రవాదానికి బలైపోయిన రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా, రాష్ట్రంలో హింసావాదంతో వ్యవహరిస్తున్న పీపుల్స్‌వార్‌ను నిషేధిస్తున్నామని ప్రకటించారు జనార్దనరెడ్డిగారు.

అప్పుడు అటువంటి సందర్భమూ లేదు; ఆ వాతావరణమూ లేదు. నక్సలైట్ ఉద్యమం పెంపు నిర్ణయానికి ఒక రోజా ముందు నిషేధం వెలువడటం లోనే చంద్రబాబు అంతర్యం అర్థమై పోతున్నది. అయితే నిషేధం విధించినంత మాత్రాన నక్సలైట్లు అండర్‌గ్రౌండ్‌లో పాటుపడుదు కోకుండా వుంటారన్నది పొరపాటు అభిప్రాయం. నిషేధం వున్నా, లేకపోయినా వారి నాయకులు, కార్యకర్తలు అండర్‌గ్రౌండ్‌లో వుండి కథ నడిపిస్తున్నారే కాని - ఎప్పుడూ బహిరంగంగా తిరగరు. కేవలం కొందరు సానుభూతి పరులను, విద్యార్థి సంఘాల వారిని మాత్రమే ప్రజల్లో పల్లకీగా త్రిప్పుతుంటారు.

తెలంగాణాలో ఈ రోజు వారి మాటకు ఎదురు లేదు. మండలాధ్యక్షులు, ఎమ్మెల్యేలను పిలిపించి మరీ ఆదేశాలు జారీచేస్తున్నారు. బంద్‌కు పిలుపిస్తే వ్యతిరేకించే ధైర్యం ఏ వ్యాపారికీ లేదు. గ్రామాలలో వారి సంచారం చాలా సాధారణంగా జరిగి పోతుంటుంది. ఈ పరిస్థితులలో నిషేధం విధించినంత మాత్రాన నక్సలైట్లు భయపడి అడవులలోకి పారిపోతారను కోవడం భ్రమ.

భయపడ్తున్నారు. వారు ప్రత్యక్షంగా ప్రజా ప్రదర్శనలు నిర్వహించే ప్రమాదాన్ని విరోధించడానికే చంద్రబాబు వారిని నిషేధించారని చెప్తున్నారు. అందువల్లే ఆయన ఈ విషయంలో అంత తొందరపాటు ప్రదర్శించారను కోవాలి. అంతకు మించిన కారణం కూడా ఏదీ కన్పించడం లేదు. పోలీసు ఉన్నతాధికారులెవరూ ఇప్పుడు కొత్తగా నిషేధం కోరలేదు; మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి సైతం ఒత్తిడిలేదు. పైపెచ్చు కొందరు మంత్రులు నిషేధాన్ని వ్యతిరేకిస్తున్నారు. క్యాబినెట్ సమావేశంలోనే వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు కూడా! పార్లమెంట్ ఎన్నికల తర్వాత నక్సలైట్ల నుంచి పెద్దగా కవ్వింపు చర్యలు, హింసాయుత సంఘటనలు లేవు. ఇది కేవలం రాజకీయ నిర్ణయమే; తన పదవికి ప్రమాదం రాకుండా చూసుకొనే ప్రయత్నమే!

1992లో జనార్దనరెడ్డిగారు తొలిసారిగా పీపుల్స్‌వార్‌పై నిషేధం విధించి నప్పటికి, అప్పటికే పరిస్థితిలో చాలా తేడా వుంది. అప్పట్లో నక్సలైట్లు తెలంగాణాలో అప్రతిహతంగా వ్యవహరిస్తుండేవారు. ప్రజా కోర్టుల పేరిట పరిపాలనను తమ చేతుల్లోకి తీసుకున్నారు. తమను వ్యతిరేకించే వారి కాళ్లు, చేతులు నరకడం; వ్యక్తుల శారీరక అక్రమ సంబంధాల విషయాలలోనూ జోక్యం చేసుకోవడం; నక్సల్స్ నాయకులకు, పోలీసులపైన అదుపుతప్పి కాకతీయ ఎక్స్‌ప్రెస్ వంటి ఘాతుక హత్యాకాండ జరగడంతో నక్సల్స్ ప్రజా సానుభూతిని కోల్పోయి వుండినారు. అదికో నక్సలైట్లపై నిషేధాన్ని ప్రజలు స్వాగతించారు.

పైపెచ్చు అందుకు అదును ఎన్నుకొన్న సందర్భమూ సమయోచితమైనది. రాజీవ్‌గాంధీ ప్రథమ వర్ధంతి సందర్భంగా - ఆ మహానేత తన చివరి బహిరంగ సభలో మాట్లాడిన విశాఖపట్నంలో సంస్మరణ సభ జరిపి; ఉగ్రవాదం ఏ రూపంలో



అనం వెంకటరెడ్డి గిరిజన కాలనీలో కాలువపై నిర్మించ తలపెట్టిన కల్వర్టు పని ప్రారంభోత్సవ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ అనం వివేకానంద రెడ్డి, కౌన్సిలర్లు విజయ కుమార్, లాస్ట్రి

వరిసాగు

4 పేజీ కొరవ

సస్యరక్షణ చర్యలను తీసుకొని చీడపీడల నుండి పైరును కాపాడడం.

ఈ విషయాలన్నీ రైతాంగానికి తెలిసినవే అయినప్పటికీ తగిన శ్రద్ధ తీసుకున్నట్లయితే, ఖరీఫ్ పంటకాలంలో దిగుబడులను పెంచి తద్వారా ఆర్థికాభివృద్ధికి వీలుగాగలదు.

"కొత్త కొర్రి పంట" అని మన పెద్దలన్నట్లు, ముఖ్యంగా వివిధ పరిస్థితులకు అనువైన వరి రకాల గురించి తెలుసుకొందాం.

మామూలుగా మన జిల్లాలో వర్షాలు నైరుతి ఋతుపవనాల ద్వారా అక్టోబరు, నవంబరు మాసాల్లో అధికంగా వస్తుంటాయి. వాటిని ఉపయోగించుకొని, సాగుకు చెయడానికి మొలగొలుకు రకాలు అనువైనవి. మొలగొలుకు రకాల్లో పెన్న, సింహపురి, తిక్కన, పినాకిని, NLR 9674 ముఖ్యమైనవి. దశాబ్దంగా ప్రాచుర్యంలో వున్న NLR 9672, పినాకిని (NLR 9672-96) రకాలు అగ్గితెగులు వల్ల దిగుబడులు తగ్గుతున్నందువల్ల, వీటికి ప్రత్యామ్నాయంగా NLR 33365 అనే రకాన్ని "పెన్న" పేరుతో ఈ సంవత్సరమే అధికారికంగా విడుదల చేయబడింది. ఈరకం అన్నివిధాల NLR 9672, NLR 9672-96 (పినాకిని) రకాల మాదిరిపుండి అగ్గితెగులును తట్టుకుంటూ, వీటికన్నా హెచ్చు దిగుబడులను ఇస్తున్నందున రైతాంగం ఈ 'పెన్న' రకాన్ని సాగుచేసుకోవచ్చు. ఇక సింహపురి (NLR 28600) మరియు తిక్కన రకాలను జిల్లా ప్రాంతంలోను మరియు తిక్కన రకాన్ని మెట్ట ప్రాంతాల్లోను సాగు చేయవచ్చు. మెట్ట ప్రాంతాల్లో ముందుగా వర్షాలకు గొర్రుతో వత్తి, ఆ తర్వాత, తగినంతనీరు లభ్యమయ్యే సమయానికి మాగాణిగా మార్పు చేసే పరిస్థితులకు ఈ తిక్కన మరియు స్వర్ణధాగ (IET 5656) అనువుగా వుంటాయి.

మొలగొలుకులో సన్నాలు సాగుచేయాలనే వారికి NLR 9674 అనేరకం శ్రీరాగ (NLR 28523) అనువుగా వుంటాయి. ఇందులో 9674రకం అగ్గితెగులునకు గురౌతుంది. దీనితో పోలిస్తే "శ్రీరాగ రకం హెచ్చు దిగుబడినిస్తుంది. గింజనాణ్యత, అగ్గితెగులును తట్టుకుంటుంది. గనుక, రైతాంగం 9674కు బదులు సాగుచేసుకోవచ్చు. మార్కెట్టులో మంచిధర ఉన్నందువల్ల, ఈ సంవత్సరం ఈ శ్రీరాగ (NLR 28523) రకం విత్తనానికి ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో మంచి డిమాండ్ ఏర్పడింది. ఈ దీర్ఘకాల రకాలు ముఖ్యంగా మొలగొలుకులు, వారుమడిలో సాగు ఎక్కువ రోజులుండి (60-70), నాట్లు వేసినా దిగుబడి తగ్గదు. మామూలు మొలగొలుకుల రకాలకన్నా 10-15 రోజుల ముందుగానే కోతకు వచ్చి మంచి దిగుబడులనిచ్చిన "సావిత్రి" రకం (CR1009) "మూరుపిడికిళ్ళు" పేరుతో జిల్లా రైతాంగానికి పరిచితమే. ఈరకం దోమపోటు తట్టుకోలేకపోవటమే గాక అప్పుడప్పుడు వస్తుంది. గనుక రైతాంగం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా మార్కెట్టులో అధిక ధర పలుకుతున్న 'సాంబమసూరి' (BPT 5204) రకం జిలకర్ర మసూరిగా ప్రసిద్ధి చెందిన రకం కూడా దోమపోటుకు, అగ్గితెగులునకు తట్టుకోలేవు. రైతులు చాలా శ్రద్ధ వహిస్తే తప్ప పంటను చీడపురుగుల నుండి రక్షించటం కష్టతరమౌతుంది. ఈరెండు రకాల మాదిరి ఐదు నెలల్లోనే పంటకు వచ్చి అగ్గి, వైరస్ గుంట తోపాటు చీడను కూడా తట్టుకొని NLR 9674వలెనె నాణ్యత(సన్నబియ్యం)గల రకం NLR 33641. ఈ రకం అన్ని విషయాల్లో మంచి గుణాలున్నప్పటికీ గింజపై పొట్టు మామూలు రకాలవలె తెల్లగా వున్నందున "తెల్ల మొలగొలుకులు" మార్కెట్టులో తక్కువ ధరను వ్యాపారస్తులు ఇస్తున్నందున రైతాంగం నిరాశకు గురౌతున్నది. రైతుల దగ్గరేమో మొలగొలుకు వరి ఎర్ర పొక్కు కనుకనే మొలగొలుకులు ధర ఇవ్వలేమని చెప్పి ఇతర మిల్లర్లు. ఐ.ఆర్-20కి వరి ధర ఇస్తూ మిల్లుకొని తర్వాత బియ్యాన్ని మాత్రం మొలగొలుకులు సన్నాలు (NLR 9674) పేరుతో వినియోగదారులకు అమ్ముకొంటూ లాభాలార్జిస్తున్నారు. నిజానికి ఈ NLR 33641 (తెల్ల మొలగొలుకులు) NLR9672-96ని మరియు ఐ.ఆర్-36లను సంకర పరచి రూపొందించిన రకం. బియ్యం పూర్తిగా NLR 9674వలె అదే రుచి వున్నందున రైతాంగానికి మొలగొలుకుల వలె న్యాయమైన గిట్టుబాటు ధర ఇవ్వవలసిన బాధ్యత వ్యాపారస్తులపై ఉంది. ఈ విషయం రైతాంగం కూడా గమనించి, మంచి ధర రాబట్టుకోవాలి. 'NLR 33648' అనే మరో తెల్లరకం మొలగొలుకులు, మూరుపిడికిళ్ళకు ధీటుగా చిరు ప్రదర్శనల ద్వారా ప్రవేశపెట్టబడినది. ఈ రకం మంచి రాబడి నిస్తుంది; పైగా బియ్యం మొలగొలుకుల రుచి కల్గి వుంటాయి. అగ్గి తెగులును తట్టుకోగలదు. ఈ రకం విశిష్టతను రైతాంగం నిశితంగా పరిశీలించగలరు.

అక్కడక్కడా వున్న చౌడు పొలాలకు NLR 33641, NLR 145 (స్వర్ణముఖి), స్వర్ణ అనువుగా వుంటాయి. ముంపు ప్రాంతాలకు బాడవ మసూరి (PLA100) అనువుగా వుంటుంది. ఈ రకం 160 రోజుల కాలపరిమితితో, తగిన దిగుబడితో పాటు అరుగు వరకు ముంపుకు తట్టుకోగలదు.

దోమపోటు హెచ్చుగా వచ్చే ప్రాంతాల్లో చైతన్య (MIU 2067)ఎంటియు4870 రకాలు అనువుగా ఉంటాయి. ఇవి 150-155 రోజుల్లో కోతకు వచ్చి గింజ నాణ్యతతో పాటు అధికోత్పత్తిని ఇవ్వగలవు.

ఈ రకాలన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వారి నుండి లభ్యమవు తున్నాయి. రైతులలో కూడా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందటం పరిపాటి.

గనుక రైతాంగం ఆయా పరిస్థితులకు అనువైన వరి రకాన్ని ఎంపిక చేసుకొని నాణ్యమైన విత్తనాన్ని వాడి, పంట సాగులో తగిన యాజమాన్య పద్ధతులను పాటిస్తూ, సకాలంలో అవసరం మేరకు సస్యరక్షణ చర్యలను తీసుకొన్నట్లయితే ఈ ఖరీఫ్ (సార్వా) పంటకాలంలో వరి పంట నుండి మంచి దిగుబడులు సాధించగలరు.

In The Court of the 1st Additional District Munsif Nellore.
S.C.No: 31/95

Between Pinakini Grameena Bank, Head Office, Nellore, Plaintiff (Vs) Devamkonda Balaramaiah ... Defendant.

Take notice that the above named defendant to appear before the above Court as 20-8-96 by 10-30 A.M either personally or through any advocate, else the court will proceed in the above suit for recovery of money exparte(This publication is taken by the order of Honourable Court).

N.Rajyalakshmi

Advocate for Plaintiff

గ్రంథ సమీక్ష

8వ పేజీ కొరవ

'కాలవాహిని' లోని మైలు రాయి, రాపిడెట్టు, సాహిత్య సుందరిలోని 'శకుంతల' నిరుద్యోగ యువతి సాగర సమీరాల్లోని తేడుపెళ్లికూతురు, కవితా సౌరభంలోని 'బ్రౌన్' అంశాలు ఆయన సాహితీ పరిశీలన, స్పందనలకు దృష్టాంతాలుగా మెరుస్తాయి.

'పంతుల' వ్యధాభరిత జీవితాన్ని గురించి చెబుతూ-

"జీవిత మంజా కన్నీటి కాల్వలై తెల్లనివిద్దంటే, తల్లడిల్లిపోస్తే మునికిపెస్తే, భర్తగారంటే మిగిలిందేమిటి జీవితంలో?"

అనిఅమా కమింతల బాధలో పాలు పంచుకుంటారు కవి.

'నిరుద్యోగ యువతి' గురించి ఆలోచిస్తూ,

"ఆమె పెదవుల పందిరిలో ఆశాస్మిత మేఘాలు వికసిస్తాయా?
మనోకాసారంలో
శ్వేతమరాళాలు విహరిస్తాయా?"

అని ప్రశ్నించుకొంటారు. ఆహంలేని సామాన్య జన హృదయంతో నిష్కల్మషంగా డాక్టర్ గోపాలరెడ్డి అంటారు కదా-

"నేను అసాధారణ వ్యక్తిని కాను.
నాయకుని సాహసం, ధైర్యం,
నాలోలేవు

బహు భాషలు నేర్చ కుతూహలించినా ఏ భాష లోతులనూ నేను సమీపించ లేక పోయాను
వినమ్రతతోనే జీవితాన్ని
నిరీక్షిస్తున్నాను.
"నా గత జీవితాన్ని ప్రజలు
విస్మరిస్తారు
నా పదవులు కాలపు వాలికల్లో
కూరుకుపోతాయి
అయినా, నాకెందుకు అసంతృప్తి
నా పాత్రను నేను నిర్వహించాను"

భవిష్యత్ సత్యాన్ని ఆకళింపు చేసుకొని వాస్తవాన్ని మననం చేసుకొని నిర్భయంగా, నిరాడంబరంగా నా పాత్రను నేను నిర్వహించానని గుండె మీద చేతులు వేసుకొని చెప్పే సాహసం, తృప్తి, సంతృప్తి ఎంత మంది రాజకీయ నాయకులకు ఉంటుంది!

అందుకే ఆయనతో ఏ రాజకీయ వాదినీ పోల్చలేం. ఏకవినీ సమ ఉజ్జీ చేయలేం. ఆయనదో ప్రత్యేక శైలి.

ఈ కారణాలచేత ఆయన కవిత్వాన్ని ఆధునిక కవిత్వ దృష్టితో, ఉద్యమాల ప్రమాణాలతో కొలవలేం. కవిత్వపు పరిభాషకు అందని హృదయ గత కవిత్వం ఆయనది. శ్రీ పచ్చిపులుసు వారు గోపాలరెడ్డిగారి కవిత్వ తత్వాన్ని విశ్లేషిస్తూ ఇతర కవుల కవితల్ని సోదాహరణంగా చూపిన పద్ధతి బాగుంది.

డాక్టర్ అమరేంద్ర, డాక్టర్ సంజీవదేవ్, మాలతీ చందూర్, డాక్టర్ వి.వి.ఎల్.నరసింహారావు వంటి ప్రముఖ విమర్శకుల అభిప్రాయాల్ని సంపుటిలో క్రోడీకరించి, డాక్టర్ గోపాలరెడ్డి పట్ల వారికున్న భక్తి ప్రపత్తుల్ని వ్యాసరచయిత వెల్లడించిన తీరు ప్రశంసా పాత్రమవుతుంది.

"అనుశీలించిన కావ్యరాజాలు
రసరమ్య లోకాలు చూపి
జ్ఞాన విజ్ఞాన భాస్కరాలు
సుందర సురభిళ పారిజాతాలు
రమ్యకవితల కల్హార మాలలు"

ఇది పచ్చిపులుసు గారికి డాక్టర్ గోపాలరెడ్డి కావ్యాలపై వున్న అభిప్రాయం.

ఈ సంపుటిని 'విహంగ వీక్షణం' చేసిన శ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు అభిప్రాయాన్ని పుస్తకాన్ని అచ్చువేసి అంకితం అందుకొన్న శ్రీ కొండా బలరామిరెడ్డి 'మనసులోని మాటను' ఈ పుస్తకంలో పొందు పరిచారు.

ఈ అందమైన పుస్తకంలో ముద్రా రాక్షసాల విన్యాసాలు, 75 పేజీ నుండి 82వ పేజీ వరకూ 'పేజీల' పునరావృతం గదిలేదు, విహంగవీక్షణం అభిప్రాయానికి మనసులోని మాట 'పేజీ కొనసాగింపు కావడం, మనసులోని మాటకు 'విహంగవీక్షణం' రచయిత అభిప్రాయం కొనసాగింపు కావడం పాఠకులకు చికాకును కలిగిస్తాయి.

ఏదిఏమైనప్పటికీ డాక్టర్ గోపాలరెడ్డిగారి ఏడు సుదీర్ఘ కావ్యమాలికలను సమీక్షణం చేసి వారి కవిత్వాన్ని ప్రజల న్యాయస్థానం ముందుకు తెచ్చిన వ్యాస రచయిత శ్రీ వెంకటేశ్వర్లు గారు అభినందనీయులు.

సినిమా

9వ పేజీ కొరవ

సౌందర్య, విజయకుమార్, కాస్ట్యూమ్ కృష్ణ, గిరిబాబు, సుధాకర్, వైవిజయ పాత్రధారులు. కథ : కమలా గణేశ్

"అమ్మో - పోలీసోళ్ళు"

"హోంమంత్రిగా ఉండి, ఆపదవికి రాజీనామా చేసి, నక్సలైటుగా మారే పాత్రలో బాబూమోహన్ నటిస్తున్నాడు," అన్నారు టి.కృష్ణ ఈయన దర్శకత్వం వహించే పై చిత్రంలో రైతులకు న్యాయం కోరే విద్యావంతుడి పాత్రలో శివకృష్ణ, ముఖ్యమంత్రిగా ధరణి, దేవి, నీలిమ, ఉమాశర్మ, రామరాజు, చలసాని కృష్ణారావు నటిస్తున్నారు.

చేపలమార్కెట్

4వ పేజీ కొరవ

ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు నెలల క్రితం శంకుస్థాపన కూడా చేసి, ఆరునెలల్లో మళ్లీ తానే వచ్చి ఈ కబేలాను ప్రారంభిస్తానన్నారు. కాని ఆరు నెలలు గడిచినా పనులే మొదలు కాలేదు. ఈ మార్కెట్‌లోని దుర్గంధానికి, మోసాలకు ఎప్పుడు తెరపడుతుందో? మంచి మాంసం, చేపలు నెల్లూరు వాసులు ఎప్పుడు తినగలుగుతారో!

కంప్యూటర్ ఉచిత శిక్షణ

49వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరులోని న్యూటన్ కంప్యూటర్ సర్కిల్ ఉచిత కంప్యూటర్ శిక్షణ నిస్తుంది. నెలరోజుల పాటు ఈ ఉచిత శిక్షణనిస్తారు. నిరుద్యోగ యువతీ యువకులు, ఉద్యోగులు, గృహిణులు ఎవరైనా, టెన్త్ పాస్ అయ్యుంటే వాకలివీధిలో, కంప్యూటర్ సర్కిల్‌కి వెళ్లి పేరు నమోదు చేసుకోవచ్చు. ఆతరువాత శిక్షణ పొందవచ్చని సర్కిల్ అధినేత ఎస్.ఏ.హుసేన్ తెలియ జేస్తున్నారు.

పిటి వక్కలతో
తయారౌతున్న మా విజయ
వక్కపొడి
25 పైసల పొట్లాలు
రుచి గమనించండి.
విజయ వక్కపొడి
ట్రంకు రోడ్డు, నెల్లూరు
ఫోన్ : 23372

N నారాయణ కోచింగ్ సెంటర్

హరనాథపురం, నెల్లూరు. ఫోను: 31118

EAMCET-96 (MEDICAL) నందు రాష్ట్ర స్థాయిలో 7th ర్యాంకు P. Ranjith Kumar, 17th ర్యాంకు K.L.V. Subba Rao సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు



P. రంజిత్ కుమార్
H.T. No. 5504024

K.L.V. సుబ్బారావు
H.T. No. 5505313
Selected for JIPMER & BHU

మా ఈ విజయానికి అంకితభావంతో కృషి చేసిన
అధ్యాపక సిబ్బందికి, విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు మా కృతజ్ఞతలు

100లోపు ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు



V.కిషోర్
H.T.No.5506287
RANK - 39
Selected for AFMC

డి.నరేంద్రనాథ్
H.T.No.5501532
RANK - 49

B.G.K. రాజు
H.T.No.5504284
RANK - 53

A.శ్రీకాంత్‌రెడ్డి
H.T.No.5502102
RANK - 62
Selected for AFMC,BHU,CMC



N.పెంచలస్వామి
H.T.No.5501052
RANK - 65

K.వెంకటసుబ్బయ్య
H.T.No.5505332
RANK - 93

A.రాజేశ్వరరెడ్డి
H.T.No.5227642
RANK - 98

1997 - EAMCET (మెడికల్ & ఇంజనీరింగ్)నకు లాంగ్‌టర్మ్ కోచింగ్ క్లాసులు ప్రారంభం : Istబ్యాచ్ 7-9-96.
IIndబ్యాచ్ 14.11.96 హాస్టల్ సీటు కావలసినవారు 1000/- MO/DD పంపి సీటు రిజర్వు చేసుకొనవచ్చును.
డేస్కాలర్స్ 100/- MO/DD పంపి సీటు రిజర్వు చేసుకొనవచ్చును. విద్యార్థినులకు నారాయణ మహిళా కళాశాల
యందు హాస్టల్ వసతి కలదు. మొత్తం ఫీజు అడ్మిషన్ సమయంలో ఒకే దఫాగా చెల్లించవలెను.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore